# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 07, ఏప్రిల్ 2026 16 పేజీలు






## ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

16వ పేజీలో...

# బతికున్న వారినే తహసీల్దార్.. చంపేశారా?



## బరితెగించిన రెవెన్యూ భాగోతాలపై కలెక్టర్ విచారణ

రోడ్డున పడుతున్న దమ్మపేట

దొంగపాస్‌పుస్తకాలు



**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** దమ్మపేట మండల రెవెన్యూలో తారాస్థాయికి చేరిన ఓ అవినీతి వ్యవహారం ఇప్పుడు ఒక రిటైర్డ్ మహిళా తహశీల్దార్ మెడకు చుట్టుకోబోతున్నది. ఆకినేపల్లి రెవెన్యూ పరిధిలో అగ్రకుటుంబానికి చెందిన ఒక మహిళ పేరిట పూర్వనుంచీ కొనసాగుతున్న భూయాజమాన్య హక్కుల్ని సదరు తహశీల్దార్ నిలువునా దోచిపారేసి.,1/70 చట్ట సవరణలకు విరుద్ధంగా మరొకరికి బదలాయించేశారు. ఇది 2018 ప్రాంతంలో జరిగిన దారుణ లంచగొండి వ్యవహారం. బాధిత కుటుంబం ఆరోపిస్తున్నదాని ప్రకారం..ఈ నేపథ్యం ఇలా ఉన్నది. ఎప్పుడో 1960 కి ముందునుంచీ ఓ మహిళ., రెవెన్యూ సర్వేనెంబర్: 629/14 లో 10 ఎకరాల పట్టాభూమికి యజమానిగా రికార్డుల్లో కొనసాగుతున్నారు. కానీ ఏడేళ్ళక్రితం అకస్మాత్తుగా వీరి పేరుని తొలగించి.,ఈ కుటుంబంతో ఏవిధమైన సంబంధం లేని ఇద్దరు వ్యక్తుల కు రాచబాట వేసిపారేశారు. దర్జాగా సర్వ రెవెన్యూ హక్కులూ అందించేశారు. నిజానికి ఎవరైతే ఒరిజినల్ పట్టాదారు ఉన్నారో.,వారికి కూడా తమ పేరుతో ఉన్న రికార్డుని ఇతరులకు బదలాయించే హక్కులేదు.

2వ పేజీలో...

- ఓ మహిళ ఫిర్యాదుపై స్పందించిన ఉన్నతాధికారి
- రాష్ట్రస్థాయికి ఆకినేపల్లి అక్రమ ఆర్ఓఆర్ వ్యవహారం
- పట్టాదారుకు తెలియకుండానే కాలుకింద కన్నమేశారు
- పెద్దఎత్తున న్యాయపోరాటానికి సిద్ధం
- ఏజన్సీలోనూ సాదాబైనామాలంటూ పెద్దఎద్దున దస్తావేజులు
- పాత కాగితాలూ...గొలుసుకట్టు రాతలు
- పేట్రేగిపోతున్న దళారీలు
- పేద రైతుల్నించి లక్షలు



2వ పేజీలో...

# "అంజన్న అస్త్రం"తో నోళ్లు మూయించిన.. కాంట్రాక్టర్?

- కోట్ల కాంట్రాక్ట్.. బూడిదతో అలుగు నిర్మాణం?
- ఇరిగేషన్ అధికారులు మౌనం.. అవినీతి వైపు వేలెత్తుతున్న అనుమానాలు
- రైతులు మొదట గళమెత్తి.. ఇప్పుడు మౌనం వెనుక మర్మం ఏంటి?
- కలెక్టర్ టూర్ రద్దు.. మంత్రి అండే కారణమా? మండలంలో చర్చ
- ప్రతిపక్షం పత్తా లేదు.. అధికార పార్టీ అహంకారమేనా?
- రూపాయి పనిని నాలుగు రెట్లు" ఎస్టిమేట్.. భారీ స్కాం వాసన!

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణం పనులు గత కొన్ని నెలలుగా వివాదాస్పదంగా మారాయి. నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి కాంట్రాక్టర్ పనులు కొనసాగిస్తున్నాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ పనులకు రాష్ట్ర మంత్రి అండదండలు ఉన్నాయనే ప్రచారం స్థానికంగా తీవ్ర చర్చకు



# పోలీసుల కస్టడీ నుంచి లిక్కర్ డాన్ గణేష్ ఎస్కేప్?




2వ పేజీలో...

**ఇల్లందు ప్రభాతవార్త:** ఇల్లందు మద్యం సిండికేట్‌ను ఏలుతున్న కొండపల్లి గణేష్ అలియాస్ బంగారు రాజు వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో అతను పోలీసుల అదుపులోకి వచ్చాడన్న సమాచారం వెలుగులోకి రావడం,

- ఇల్లందు డాన్ దొరికాడా.. లేక డ్రామా చేశాడా? గుట్టు విప్పని పోలీసులు!
- ఎస్కేప్ వెనక పాతశాల డైరెక్టర్ హస్తం?.. కొత్త కోణం బయటకు!
- కస్టడీలో ఉన్న నేరస్తుడు ఎలా పారిపోయాడు?.. పోలీసులపై అనుమానాల మబ్బులు!
- హైదరాబాద్ నుంచి ఇల్లందు మార్గమధ్యంలో మాయమైన డాన్!
- ముందస్తు బెయిల్ ప్లాన్‌తోనే గణేష్ తప్పించుకున్నాడా ?
- స్పెషల్ టీమ్ చేతిలో చిక్కినా చేతులు దులుపుకున్న డాన్!
- 'డాన్‌ను పట్టుకొని న్యాయం చేయండి' అంటూ బాధితుల వేడుకోలు!

# బతికున్నవారినే తహశీల్దార్ చంపేశారా !?

మొదటి పేజీ తరువాయి..

03.02.1970 తేదీ తర్వాత ఆంధ్రా తెలంగాణా ప్రాంతాల్లోని షెడ్యూల్డ్ ఏరియాలో నివసించే గిరిజనేతర రైతుల మధ్యన భూక్రయవిక్రయాలు నిషేధమని మనం అనేక సార్లు చెప్పుకున్నాం. ఐతే ఇదే గిరిజనేతర కుటుంబాల్లో వారసత్వాలను మాత్రం చట్టం అంగీకరించింది. అంటే తండ్రి మరణిస్తే ఆయనకు వారసులుగా తన భార్య, పిల్లలు, అలానే తల్లి మరణిస్తేనేమో ఆమె భర్త, పిల్లలు ఇలా హిందూ వారసత్వ చట్టం ఆమోదించిన క్లాస్..1, క్లాస్..2 ల వారసులకు మాత్రమే ఈ హక్కు మార్పిడి ఉంటుంది. దీన్నిబట్టి మనం అర్థం చేసుకోవాల్సింది ఏమంటే "చస్తే మాత్రమే వచ్చేది వారసత్వం". ఈమాట ఇక్కడ ప్రత్యేకంగా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే.. ఆకినేపల్లి 10 ఎకరాల ఖరీదైన భూమిని అసలు పట్టాదారును రికార్డులనుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించేందుకు "2018 నాటి తహశీల్దార్" ఈ పద్ధతినే అనుసరించి ఉంటుందంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏజన్సీలో కేవలం వారసత్వాలకు మాత్రమే వీలున్నందున., బతికున్నవారిని చంపేసినట్టు రికార్డుల్లో ఖచ్చితంగా చూపిఉంటారని, అందువల్ల ఆనాటి "ఆర్ఓఆర్ ప్రొసీడింగ్" బయటపెట్టాలని బాధిత మహిళ డిమాండ్ చేస్తున్నారు.

### విచారణకు ఆదేశించిన కలెక్టర్

ఈ దారుణంపై బాధిత మహిళ భద్రాద్రిజిల్లా కలెక్టర్‌కి పలుమార్లు ఫిర్యాదు చేస్తూ.,ఆ దొంగ పాస్‌పుస్తకాన్ని తక్షణం రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో కలెక్టరేట్ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఆర్‌సినెంబర్: ఇ3/3296/2025 తేదీ: 26.02.2026 ద్వారా దమ్మపేట తహశీల్దార్ కార్యాలయానికి తాఖీదు పంపారు. ఆకినేపల్లి రెవెన్యూలో పైన చెప్పిన సర్వే నెంబర్లోని 10 ఎకరాల భూమి..ఓ ఒరిజినల్ గిరిజనేతర రైతు నుంచి మరో గిరిజనేతర కుటుంబానికి 1/70 సవరణలకు విరుద్ధంగా ఎలా మారిందో తక్షణ సమగ్ర విచారణ జరిపి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ అందులో ఆదేశించడంతో అవినీతి తహశీల్దార్ కూసాలు కదలబోతున్నాయి. ఏమని సమర్థించుకుంటారు.. తాము చేసింది తప్పుకాదని ఎలా వాదించుకుంటారు. చూద్దాం ఇది ఏ మలుపులు తిరుగుతుందో.

### భూభారతిలో ఏజన్సీ సాదాబైనామా !?

అసలే అవినీతి భాగోతాలతో అట్టుడికిపోతుంటే కొందరు దళారీలు దమ్మపేట మండల ఏజన్సీ రైతుల ఆశలతో సరికొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టినట్టు వార్తలు వినవస్తున్నాయి. త్వరలో భూభారతి యాప్‌లో ట్రైబల్ ఏరియాలోనూ సాదాబైనామాలను అనుమతించబోతున్నారని, అందువల్ల ఇటీవలి కాలంలో చట్టానికి విరుద్ధంగా భూములు కొన్నవారంతా.,చట్టానికి అనుగుణంగా కొన్నట్లు యాప్‌ని భ్రమింపజేసేలా పాతకాగితాలపై పూర్వీకులు రాసిన గొలుసుకట్టు రాతలతో 1970 ఫిబ్రవరి 3 వ తేదీకి ముందుగా కొనుగోలు చేసినట్లుగా పెద్దఎత్తున దస్తావేజులు తయారు చేయిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇదే మండలానికి చెందిన ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రభాతవార్తకు ఈవిషయాన్ని చెప్పినప్పుడు "అసలు ఇదెలా సాధ్యపడుతుంది.. 1970 కటాఫ్‌డేట్‌కి ముందుగా పహణీల్లో పేర్లు ఉండాలి కదా" అని ఆ నాయకుణ్ణి ప్రశ్నిస్తే ఆయన నిర్వేదం వ్యక్తం చేశారు.

"ఇవన్నీ ఎవరు చూస్తారు.,జరిగేది జరుగుతూనే ఉంది., ఆమాటకొస్తే ఇంతకుమించిన రికార్డు ట్యాంపరింగ్ జరుగుతున్నది. దమ్మపేటలో ఏదయినా సాధ్యమే" అంటూ పెదవి విరిచారు. ఆయన అన్నదాంట్లో కూడా నిజమున్నప్పటికీ., 1970 సంవత్సరానికి ముందు తేదీల్లో సేల్ అగ్రిమెంట్లు పుట్టించినప్పటికీ.,భద్రాచలం ట్రైబల్ కోర్టులో నమోదైన అనేక ఎల్‌టీఆర్ కేసుల్లో ఈ సాదాబైనామాలను కోర్ట్ అంగీకరించలేదు. పక్కాగా పహణీల్లో కనీసం కాస్తులోనైనా పేర్లు నమోదయి ఉంటేనే తప్ప.,వీళ్ళ యాజమాన్య హక్కుల్ని గుర్తించబోమని అనేక తీర్పులొచ్చిన విషయాన్ని మనం మరచిపోరాదు. అంతేకాదు ఇలా ఇక్కడ కొట్టివేయబడిన కేసులు హైకోర్ట్ అప్పీల్‌కి వెళ్ళిన సందర్భాల్లో అక్కడా ట్రయల్‌కోర్ట్ నిర్ణయాన్ని ఖరారు చేయడాన్ని గమనించాలి. కాబట్టి పేద రైతులెవరైనా ఇలాటి భ్రమలకు లొంగకుండా ఉండటమే మంచిదని చెప్పాలి.



# బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పై చర్య

**ఎస్సై పొదిలి వెంకన్న**



**బోనకల్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మండలమైన బోనకల్ పరిధిలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు బోనకల్ పోలీసులు పట్టుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు, బోనకల్ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఈ రెండు టిప్పర్లు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా, వాటిలో ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై సంబంధిత లారీ యజమానులు, డ్రైవర్లు మరియు మధ్యవర్తులపై (7 సభ్యులు) కేసు నమోదు చేసి, లారీలను స్వాధీనం చేసుకున్నారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.బోనకల్ పోలీసులు ప్రజలను కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలన్నారు

# "అంజన్న అస్త్రం"తో నోళ్లు మూయించిన కాంట్రాక్టర్?

మొదటి పేజీ తరువాయి..

దారితీస్తోంది.ప్రారంభ దశలో మండల నాయకులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు పెద్దఎత్తున నిరసనలు చేపట్టి పనులను అడ్డుకున్నా.. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. అప్పట్లో గళమెత్తిన రైతులు కూడా నోరెత్తకుండా ఉండటం వెనుక "అంజన్న అస్త్రం" పనిచేసిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నోరెత్తిన వారందరికీ "మీయమియాలు" ముట్టజెప్పి మౌనం పాటింపజేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, నిర్మాణంలో నాణ్యత పూర్తిగా పక్కనబెట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లోకల్ మట్టి, ఇసుకతో పాటు "రాక్ స్టాండ్" పేరిట బూడిద మిశ్రమంతో పనులు జరుగుతున్నాయన్న సమాచారం బయటకొచ్చింది. వార్త పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా, ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇంకా సంచలనంగా, రూపాయి పనిని నాలుగు రెట్లు చూపిస్తూ భారీ ఎస్టిమేట్లు వేసి ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారన్న ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకులకు కోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పగించి అక్రమ లాభాలకు దారి తీస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, కొత్తగా వచ్చిన కలెక్టర్ అలుగు పనులను పరిశీలించేందుకు వస్తున్నారనే సమాచారం రావడంతో అధికారులు హడావుడిగా ఏర్పాట్లు చేసినా.. చివరికి పర్యటన రద్దు కావడం మరిన్ని అనుమానాలకు కారణమైంది. ఈ రద్దు వెనుక కూడా మంత్రి అండదండలే ఉన్నాయన్న చర్చ బహిరంగంగానే జరుగుతోంది.ప్రతిపక్ష నేతలు కూడా ఈ అంశంపై స్పందించకపోవడం గమనార్హం. మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే సైతం అలుగు పనులను పరిశీలించకపోవడం విమర్శలకు దారితీసింది. దీంతో ప్రతిపక్షం కూడా మౌనంగా ఉండటం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుతం రాత్రింబవళ్లు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. బయటికి గోదావరి ఇసుక డంపులు చూపిస్తూ.. లోపల మాత్రం డస్ట్‌తో పనులు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, అలుగు నిర్మాణ పనులపై థర్డ్ పార్టీ విచారణ జరిపించి, నాణ్యతను నిర్ధారించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సీపీఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు మాట్లాడుతూ!!మంత్రి అండదండలతోనే కాంట్రాక్టర్ పనులు కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. నాసిరకం పనులపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని, అవసరమైతే రైతులతో కలిసి పనులను అడ్డుకుంటామని హెచ్చరించా

# గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తొర్రికొండ వెంకటేశ్వర్లు (50) సంవత్సరాలు అని వ్యక్తి గ్యాస్ సిలిండర్ కోసం వాచ్య నాయక్ తండా వెళ్లి తిరిగి నారాయణపురం వచ్చే క్రమంలో ఎన్ఎస్పీ కాల్వ కట్ట మీద వస్తుండగా తను నడుపుతున్న ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి కాలువలో పడి మరణించాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. సోమవారం ఉదయం భౌతిక దేహం కాలువలో లభించడం జరిగింది .మృతుని భార్య తొర్రికొండ మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

# పోలీసుల కస్టడీ నుంచి లిక్కర్ డాన్ గణేష్ ఎస్కేప్?..

మొదటి పేజీ తరువాయి..

అనంతరం ఇల్లందుకు తరలించే క్రమంలోనే అతను తప్పించుకున్నాడన్న ప్రచారం పెద్ద దుమారాన్ని రేపుతోంది.పోలీసుల కస్టడీలో ఉన్న వ్యక్తి ఎలా పారిపోతాడు? అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఇది నిజంగా ఎస్కేప్ లేదా ప్లాన్ చేసిన 'ఎస్కేప్ డ్రామా'నా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శించారా? లేక ఎవరో ప్రభావశీలుల సహకారంతో గణేష్ తప్పించుకున్నాడా? అన్నది స్పష్టత రానిది.ఇదిలా ఉండగా, గణేష్ తప్పించుకోవడంలో ఓ పాఠశాల డైరెక్టర్ పాత్ర ఉందన్న ప్రచారం మరింత ఆసక్తి రేపుతోంది. ఆ డైరెక్టర్‌కు గణేష్‌తో ఉన్న సంబంధాలపై కూడా చర్చ నడుస్తోంది.




ఇల్లందు–హైదరాబాద్ మధ్య ఉన్న ఈ అనుబంధం వెనుక ఉన్న అసలు కథ ఏమిటన్నది విచారణలో బయటపడాల్సి ఉంది.మరోవైపు, గణేష్ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నాడన్న సమాచారం వినిపిస్తోంది. బెయిల్ పొందిన తర్వాత స్వయంగా లొంగిపోయే యత్నం చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఇది నిజమైతే, ముందుగానే ప్లాన్ చేసి తప్పించుకున్నాడన్న అనుమానాలకు బలం చేకూరుతుంది.గణేష్‌పై ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదై ఉండటం, వ్యాపార లావాదేవీలలో వివాదాలు ఉండటం నేపథ్యంలో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాన్ని పంపారు. అయితే అదే బృందం చేతిలో ఉన్న సమయంలోనే అతను మాయమవ్వడం పోలీస్ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రస్తుతం ప్రత్యేక బృందాలు గణేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ, అతను ఎక్కడ ఉన్నాడన్నది తెలియడం లేదు. ఇదిలా ఉండగా బాధితులు మాత్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఎక్కడ ఉన్నా పట్టుకొని తీసుకురండి.. మాకు న్యాయం చేయండి" అంటూ పోలీసులను వేడుకుంటున్నారు.ఈ వ్యవహారం కేవలం ఒక నేరస్తుడి ఎస్కేప్ కాకుండా, పోలీస్ వ్యవస్థ పనితీరుపై పెద్ద ప్రశ్నార్థక చిహ్నం వేస్తోంది. నిజం ఏంటో బయటపడే వరకు ఈ మిస్టరీ కొనసాగుతూనే ఉంటుంది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



కల్లూరు మండలం పరిధిలోని జాతీయ రహదారిపై రామకృష్ణాపురం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగరాజు (32) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా శ్రీరామ్ అనే వ్యక్తి కి తీవ్రగాయాలు కావడంతో అతనిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. నాగరాజు ది కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం. అతనికి భార్య కవిత, ఇద్దరు పాపలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కల్లూరు పోలీసులు తెలిపారు. అదేవిధంగా శ్రీరామ్ అనే వ్యక్తి జంగారెడ్డిగూడెం కు చెందిన వ్యక్తి అతను ఖమ్మం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై కల్లూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కొనిజర్ల మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీ కొట్టిన రెండు లారీలు**

**భార్యాభర్తలు మృతి**

**కొడుక్కి తీవ్ర గాయాలు**

**క్యాబిన్లో ఇరుక్కొని**

**లారీ డ్రైవర్ కి తీవ్ర గాయాలు**



**కొణిజర్ల ఏప్రిల్ 06 ప్రభాత వార్త :**

కన్న కొడుకుని ఉన్నతంగా చదివించి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని కలలు కన్న ఆ తల్లిదండ్రుల ఆశల ప్రయాణం..ముందుకు సాగ కుండానే అనుకోని రీతిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఆ తల్లిదండ్రుల ప్రాణాన్ని బలి తీసుకోవడంతో వారి కన్న కొడుకు అనాధను చేసిన హృదయ విదారక ఘటన కొనిజర్ల మండల కేంద్రంలో సోమవారం జరిగింది. పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రి మోరంపూడి జంక్షన్ కి చెందిన ఉండమట్ల వీర్రాజు (వయసు 46) వృత్తి పంచాయతీ కార్యదర్శి, అతని భార్య వీర శైలజ (వయసు 38) వీరి ఏకైక కొడుకు యశ్వంత్ పదవ తరగతి చదువు అనంతరం.. ఇంటర్మీడియట్లో ఏ కోర్స్ తీసుకోవాలి, ఏ కాలేజీలో చేర్పించాలనే ఉన్నత లక్ష ్యంతో కెరీర్ కౌన్సిలింగ్ నిమిత్తం.. హైదరాబాద్ వెళ్ళుటకు..తల్లిదండ్రులు తమ కొడుకుని వెంటబెట్టుకొని పయనమై సోమవారం తెల్లవారుజామున కారులో ఖమ్మం రహదారి వైపులో వస్తుండగా మార్గమద్యంలో ఉదయం ఐదు గంటల సమయంలో మండల శివారు పరిధిలో గల సాగర్ కెనాల్ వంతెన మీదికి రాగానే ఎదురుగా అతివేగంగా వస్తున్న లారీ ఒక్కసారిగా కారును ఢీకొట్టడంతో, ఆ విని వెంటనే కారు వెనకాల వస్తున్న లారీ కూడా అతివేగంగా వచ్చి కరుని ఢీకొట్టడంతో పెను ప్రమాదం చోటుచేసుకుని కారుని నడుపుతున్న వీర్రాజు లారీ వెనుక చక్రాల కింద పడి తీవ్ర గాయాలవగా, అతని భార్యకి తీవ్ర గాయాలై విషమ స్థితిలో పడి ఉండగా, వీరి కొడుకు తీవ్ర గాయాలవగా, ప్రమాదానికి కరణమైన లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కోవడంతో స్థానికులు పోలీసు వారి సహకారంతో గంటసేపు శ్రమించి క్షతగాత్రులను వెలికి తీసి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. వీరు వైద్యచికిత్స పొందుతూ వారిలో వీర్రాజు, అతని భార్య మృతి చెందదారు. దీంతో వారి కొడుకు తల్లిదండ్రుల మృతుని చూసి బోరున విలపిస్తూ ఒంటరిని చేసి అనాధను చేసి ఎక్కడికి వెళ్లారని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తీరు, ఆ హాస్పటల్లో ఉన్నవారిని సైతం ఏడిపించి. ఇట్టి ప్రమాదానికి గల ప్రధాన కారణం రా లారీ డ్రైవర్ల అతివేగానికి తోడు రహదారి రోడ్డులో సాగర్ కెనాల్ వంతెన చాలా ఇరుకుగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా సంబందిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వాహనదారులు వాపోతున్నారు. సమంత అధికారులు వెంటనే స్పందించి, ఇరుకుగా ఉన్న వంతెనను నాలుగు వరసల రహదారి రోడ్డు మార్గానికి సరిపోయే విధంగా నిర్మించి, వాహన ప్రమాదాలు నివారించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువులు ప్రయాణికులు కోరుతున్నారు.

## మద్యం మత్తులో పురుగుమందు సేవించిన మహిళ మృతి

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మద్యం మత్తులో పురుగుమందు సేవించి న మహిళ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో చోటు చేసుకుంది. అందుకు సంబం ధించిన వివరములు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. బానోత్ కనికి (56), ఆమె భర్త బానోత్ సంతు ఆది వారం రాత్రి ఇరువురు మద్యం సేవించా రు. మద్యం సేవించాక ఇరువురి మధ్య కుటుంబ విషయమై మాటా మాట పెరి గింది. ఈ క్రమంలో మనస్థాపం చెందిన కమిలి మద్యం మత్తులో పురుగుమందు సేవించింది. ఆమెకు వాంతులు కావడంతో కుటుంబీకులు 108 లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించా రు. ఆమె ను పరీక్షి ంచిన వైద్యులు చికిత్స పొందక ముందే మృతి చెందినట్లు తెలి పారు. మృతురాలి కుమారుడు కుమార్ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ ఫిర్యాదు చేయడంతో ఎస్సై పి. శ్రీకాంత్ సారధ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ కే. వెంకటరత్నం సోమవారం తెలిపారు.

## అనుమతి లేకుండా కలప రవాణా

**అటవీ శాఖచే లారీ పట్టివేత**

**కారేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**




ఎలాంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో మామిడి కర్ర లోడుతో ఉన్న లారీని సోమవారం ఫారెస్ట్ సిబ్బంది పట్టుకొని కారేపల్లి అటవీ కార్యాలయానికి తరలించారు . దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామం చెందిన రైతుకు సంబంధించి మామిడి కర్రల లారీలోడు అవుతుందన్న సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులు కనుగొన్నారు. కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలోని పాటి మీద గుంపు బీట్ ఏరియాలో అటవీ అధికారులు సాధారణ గస్తీ నిర్వహిస్తుండగా, ఒక లారీలో మామిడి కర్రను లోడ్ చేస్తూ కనిపించింది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మరియు బీట్ ఆఫీసర్ వెంటనే అప్రమత్తమై లారీని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సదరు కర్ర రవాణాకు సంబంధించి ఎలాంటి అధికారిక ఖివాల్టాఖి (జూతిలిగితి) అనుమతి పత్రాలు లేవని తెలుసుకున్నారుదీంతో అటవీ చట్టాల ప్రకారం అధికారులు లారీని, అందులోని మామిడి కర్రను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన కర్ర విలువ సుమారు 60,000/ రూపాయల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న లారీని కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించి, లారీ యజమానిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు ఈ దాడుల్లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. శిల్ప, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బి. గాంధీ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎస్. సిద్దారావు, మరియు ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ రహదారులకు ప్రాధాన్యత

**పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం**

**సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ కాంగ్రెస్ నేత**

**కారేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలతోపాటు పంచాయతీ అభివృద్ధి లక్ష ్యంగా కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని మండల కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి అన్నారు. సింగరేణి మండలం రేకులగూడెం గ్రామపంచాయతీ శివారు గ్రామమైన చీమల వారి గూడెం గ్రామం నందు ప్రధాన రహదారి నుండి డబుల్ బెడ్ ఇండ్ల కాలనీయందు ఐదు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష ్యంగా పనిచేస్తున్నామన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తామన్నారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. రొట్టెమాకిరేవు మాదారం ప్రధాన రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలో మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నూతన కార్యాలయం నిర్మాణ పనులు జరిగేలా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈ సం రాజకుమార్ తోటకూరి రాంబాబు ఆవుల సత్యనారాయణ మోకాళ్ళ శ్రీలత కల్తీ రాణి పిట్టల కార్తీక్ చెవుల కళావతి చీమల చిన్న సర్వయ్య ఇరప నరసింహారావు సైదేశ్వరరావు చీమల లక్షి ్మ పాపా రావు బొర్రా స్వామి తదితరులు పాల్గొన్నారు. మద్దబోయిన కోటయ్య చెవుల భద్రయ్య వెంకట కృష్ణ నల్లమోతు రవి ఇస్తారి రామకోటి ఉన్నారు.



## అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లుసర్పంచ్ గుగులోతు రమాదేవి

**కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



అర్హులైన ప్రతి పేదవానికి ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకుంటుందని కామేపల్లి మండ లం రుక్కి తండా పంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి అన్నారు. రుక్కి తం డా లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారుని ఇంటిని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదే వి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులే టి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నాయకత్వంలో ప్రతి అర్హు డైన పేదవారికి ఇందిరమ్మ గృహాలు మం జూరు చేయించడం జరుగుతుందని చె ప్పారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటి ద్వారా వారి సొంత ఇంటి కలను సహకారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బానోత్ బుజ్జి, ఉబ్బని నాగార్జున, ఇందిరమ్మ క మిటీ సభ్యులు బానోతు ధాన్య నాయక్, గుగులోతు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లాకవత్ రాములు, బానోతు దేవ్ సింగ్, బానోతు బిచ్చు, పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులంతా హాజరుకండి

**కామేపల్లి మండల వ్యవసాయ అధికారి తారా దేవి**

**కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికల లో మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు ప్రకృతి వ్యవ సాయంపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి సోమవారం తెలి పారు. యూరియా మొబైల్ యాప్ ద్వారా ఎరువు బస్తాలు బుక్ చేసే విధానం, యూరియాను తగిన మోతాదులో వాడ టం పై అవగాహన, ప్రకృతి వ్యవసాయం లో అభ్యుదయ రైతు విజయగాథ ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందన్నారు. సన్న వరి రకాలును ప్రోత్స హించడం, నానో యూ రియా వాడిన అనుభవం, శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖీ వారి సందేహాలను నివృత్తి చేస్తారని తెలిపారు. రైతులంతా కాన్ఫరెన్స్ కు హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డుప్రమాదానికిగురైన కార్మికురాలు

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీలో శానిటేషన్ కార్మికురాలు గా పనిచేస్తున్న కంచి పోగు రాదా రింగ్ సెంటర్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, కమిషనర్ కే నరసింహం ఆసుపత్రికి చేరుకొని ప్రమాదానికి గురైన కంచిపోకు రాధా ను పరామర్శించి, ఆమెకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు వారు సూచించారు.

# గిరిజనుల అభివృద్ధే పోలీసుల ప్రధాన లక్ష్యం

**- ఆదివాసీ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల**

**ప్రారంభోత్సవంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



**చర్ల ,ఏప్రిల్ 06,(ప్రభాతవార్త):**
ఏజన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల అబివృద్ధే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషిచేస్తుందని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఆదివాసి గ్రామాలైన కుర్నపల్లి బత్తినపల్లి చెన్నాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్దే లక్ష ్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు.ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి ఏజెన్సీ గ్రామానికి విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను అందించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే వారికి కమ్యూనిటీ హాళ్ళను అందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్న పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ ఎస్సైలు నర్సిరెడ్డి కేశవ్ సీఆర్పీఎఫ్ అధికారులు గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# బస్ స్టాండ్‌లోకి బస్సులు వచ్చే విధంగా చేయండి

**- బూర్గంపహాడ్ బస్ స్టేషన్‌లో బస్సు ఆపాలని**

**పాల్వంచ వాసి వినతి**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్ స్టేషన్ నందు కొంతకాలం బస్సులు ఆగిన కాల క్రమంలో ఈ బస్ స్టేషన్ లో బస్సులు ఆగకుండా వెళ్తున్నాయి. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రయాణికులు పడికాపులు కాయాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఈ క్రమంలో పాల్వంచకు చెందిన సామాజిక కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాసరావు స్పందించి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ యారం నాగిరెడ్డికి సోమవారం వినతి పత్రం అందించారు. బూర్గంపహాడ్ తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంగా ఉండని ఆంధ్ర ప్రాంతానికి వివిధ ప్రముఖ పట్టణాలకు వెళ్లేందుకు తెలంగాణలోనూ దాదాపు అన్ని జిల్లాలకు వెళ్లేందుకు ఈ మార్గం ఉపయోగపడుతుందని ఇక్కడ ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షి ంచాల్సిన పరిస్థితి ఎదురవుతుందని నిర్మించిన బస్ స్టేషన్ లో యాచకులు, మందు బాబులకు చోరీలకు పాల్పడే వ్యక్తులకు అడ్డాగా మారిందని బస్ స్టేషన్ను తాత్కాలిక మరమ్మతులు చేయించి బస్ స్టేషన్ కు పూర్వ వైభవం కల్పించాలని తద్వారా మహిళలకు గర్భిణీలకు విద్యార్థులకు ఉద్యోగస్తులకు బస్సుల కోసం నిలబడి నిరీక్షి ంచాల్సిన అవసరం ఉండదని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ యారం నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.బూర్గంపహాడ్ మండల వాసి అయిన యారం నాగిరెడ్డి బస్ స్టేషన్ పునరుద్ధరణకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపింది. కాగా తమ మండల కేంద్రంలోని బస్ స్టేషన్ ను మండల వాసులైన తాము పట్టించుకోకపోయినా పక్క మండల వాసి పట్టించుకోవడం పట్ల పలువురు సామాజిక సేవ కార్యకర్త ఎడ్ల శ్రీనివాసును అభినందిస్తున్నారు.

# పర్ణశాల గోదావరిలో తెలంగాణ పర్యాటక శాఖ బోట్లను నడపవద్దు

**- పర్ణశాలలో పుష్కర ఏర్పాట్లు చేపట్టాలి**

**- ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం**

**సమర్పించిన పర్ణశాల సర్పంచ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**





దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పర్ణశాల వద్ద నిర్మించబడుతున్న గోదావరి బోట్ షికారు పాటకు పోటీగా ప్రసాదం పథకం ద్వారా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్ణశాల గోదావరి నదిలో బోట్లు తిప్పడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని గోదావరి పుష్కరాలను సీతమ్మ సాగర్ పనుల సాకుతో వేరే ప్రాంతానికి తరలించే ఆలోచనలను విరమించి పర్ణశాలలోనే పుష్కరాలు నిర్వహించాలని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా దర్బార్ లో కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడ్డ నాటి నుండి పర్ణశాల బోట్ షికార్ పాటను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నట్లు ఆ పాట ద్వారా వచ్చిన ఆదాయాన్ని పర్ణశాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాట్లు కోసం శ్రీరామనవమి ముక్కోటి వినాయక నిమజ్జనం సంక్రాంతి బతుకమ్మ హనుమాన్ జయంతి తదితరుల పండుగలకు నిధులు ఖర్చు చేస్తూ భక్తులకు ఏర్పాట్లు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వారు కలెక్టర్ వివరించారు పర్ణశాల గ్రామపంచాయతీ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నందున పిసా గ్రామసభ గ్రామపంచాయతీ గ్రామసభల అనుమతి లేనిదే ఇతర ఏ ప్రభుత్వ శాఖ గాని ఇతర ఏ ప్రైవేటు సంస్థలు గాని గ్రామ పంచాయతీకి ఆర్థికంగా నష్టం వాటిల్లే పనులు చేపట్టకూడదని ఇది పూర్తిగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమైన పని అని వారు ఆయన ముందు వాపోయారు పుష్కరాలకు అధిక శాతం ప్రజలు హాజరయ్యే అవకాశాలు ఉన్నందున పుష్కర ఘాట్లు పెంచాలని త్రాగునీటి ఏర్పాట్లు మరుగుదొడ్ల ఏర్పాటు అదనపు విద్యుత్ సౌకర్యం సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తలదాచుకునేందుకు షెడ్లు తదితర ఏర్పాట్లను చేయడానికి నిధులు కేటాయించాలని కలెక్టర్ ను కోరారు సమస్యలను విన్న కలెక్టర్ దీనికి సంబంధించిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటానని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఇదే సందర్భంలో ప్రజా దర్బార్ లో ఉన్న జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ ని కలిసి రెండు సమస్యలపై ఆయనకు దరఖాస్తులు అందజేశారు సమస్యలను పూర్తిగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ లు కొమరం దామోదర్ రావు చాట్ల మిత్ర గ్రామస్తులు అప్పన్న సుధాకర్ గోసంగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**భద్రాచలం,ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖ మరియు ఇందిరమ్మ ఇండ్లు అర్జీలు (04) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిష్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీని ఎంపీడీవో భద్రాచలం నకు చర్యలు చేపట్టడానికి పంపించడం జరిగిందని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్థాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయంనకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలి

**- ఐటీడీఏ పీవో రాహుల్**



**భద్రాచలం,ప్రభాతవార:** గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమ వారం నాడు ఐ టి డి ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రాక్టర్ రుణాలు,పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, తమ పంట భూములలో బోర్లు వేయించుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు, పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు,కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు,ఏఎన్ఎం పోస్టుల కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.

# హైటెక్ వ్యభిచార దందా గుట్టు రట్టు...

**- చీకటి వ్యాపారం బహిర్గతం.. విద్యార్థినులు, గృహిణులే టార్గెట్!**

**- వాట్సాప్ నెట్‌వర్క్తో వేలల్లో వసూళ్లు.. బ్లాక్‌మెయిల్తో బెదిరింపులు**

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 06(ప్రభాతవార్త):**

పాల్వంచ పట్టణంలో నిశ్శబ్దంగా సాగుతున్న ఒక ప్రమాదకరమైన "చీకటి వ్యాపారం" వెలుగులోకి వచ్చింది. అమాయక విద్యార్థినుల చదువులను, సామాన్య గృహిణుల సంసారాలను ఛిన్నాభిన్నం చేస్తూ ఒక మహిళ నిర్వహిస్తున్న "హైటెక్" వ్యభిచార దందా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఓ మహిళ, కాంట్రాక్టర్స్ కాలనీని అడ్డాగా చేసుకుని అద్దె ఇళ్ల ముసుగులో ఈ దందాను నడుపుతున్నట్లు సమాచారం. బయటకు సాధారణ నివాసాల్లా కనిపించే ఈ ఇళ్లలో గుట్టుచప్పుడు కాకుండా అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులే బలహీనతగా.. బయట ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో ఉంటూ చదువుకునే విద్యార్థినులను ఈ నిర్వాహకురాలు ప్రధానంగా లక్ష్యంగా చేసుకుంటోంది. వారి ఆర్థిక ఇబ్బందులను పసిగట్టి "తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు" అనే ఆశ చూపి మాయమాటలతో ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో మెల్లగా వారిని వ్యభిచారంలోకి నెట్టేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మధ్యతరగతి గృహిణులను కూడా ఇదే విధంగా వలలో వేసి వారి జీవితాలను పణంగా పెడుతోందని సమాచారం. ఫోటోలతో బ్లాక్‌మెయిల్.. బయటపడలేని పరిస్థితి:ఈ దందాలో అత్యంత భయంకరమైన అంశం బ్లాక్‌మెయిలింగ్. ఒకసారి ఈ వలలో చిక్కుకున్న వారు బయటకు రావాలని ప్రయత్నిస్తే, బాధితుల వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని, కుటుంబ సభ్యులకు పంపిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. పరువు పోతుందనే భయంతో బాధితులు ఎవరికీ చెప్పుకోలేక నిశ్శబ్దంగా బాధ పడుతున్న పరిస్థితి ఉంది. వాట్సాప్ నెట్‌వర్క్.. వేలల్లో వసూళ్లు నిర్వాహకురాలు టెక్నాలజీని వినియోగిస్తూ వాట్సాప్ ద్వారా విటులను సంప్రదిస్తోంది. విద్యార్థినుల ఫోటోలు పంపడం, వీడియో కాల్స్ నిర్వహించడం ద్వారా డీల్స్ కుదుర్చుకుంటున్నట్లు సమాచారం. ఒక్కో వ్యక్తి నుంచి రూ.10,000 నుంచి రూ.30,000 వరకు వసూలు చేస్తూ, బాధితులకు మాత్రం చాలా తక్కువ మొత్తమే ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమానం రాకుండా ఉండేందుకు చదువుకున్నవారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇళ్లను అద్దెకు తీసుకుని ఈ దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు.

**- పోలీసుల దృష్టికి కేసు.. స్పెషల్ డ్రైవ్‌కు డిమాండ్:**

ఇటీవల ఈ వేధింపులు భరించలేక ఓ బాధిత మహిళ ధైర్యం చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పాల్వంచలోనే కాకుండా జిల్లాలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి ముఠాలు పనిచేస్తున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించి ఈ అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పాలవాగు ఆదివాసులకు సోలార్ లైట్లు పంపిణీ

**ములకలపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మండలంలోని గుండాలపాడు పంచాయతీ పరిధిలోని పాలవాగు వలస ఆదివాసులకు రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో సోలార్ విద్యుత్ దీపాలను పంపిణీ చేశారు. ములకలపల్లి గ్రామానికి చెందిన పుష్పాల కుటుంబ సభ్యులు తమ తల్లి పుష్పాల ఇందిరమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలవాగు ప్రాంతంలోని రెండు గుంపుల ఆదివాసులకు భోజనాలను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న 50 గృహాలకు లక్ష రూపాయల విలువైన సోలార్ లైట్లను అందజేశారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి 10 రోజులపాటు సరిపడే బియ్యం, పప్పు, నూనె మరియు ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు. ములకలపల్లి వాసి, వైరా ప్రస్తుత ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



స్వచ్ఛమైన మనసున్న ఆదివాసుల మధ్య తమ తల్లి ద్వితీయ వర్ధంతిని జరుపుకోవాలని భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఆదివాసులకు తమ కుటుంబం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాలపాడు సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, రాబిన్ హుడ్ ఆర్మీ ప్రతినిధులు రమేష్, కిరణ్, పుష్పాల కుటుంబ సభ్యులు వెంకన్న, చందర్‌రావు, సాయి, ఐద్వ నాయకురాలు సందకూర లక్ష్మి, మండల ప్రముఖులు నూపా భాస్కర్, బండి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో మేట్లదే కీలక పాత్ర

**- జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మేట్‌ల పాత్ర ఎంతో కీలకమని, క్షేత్రస్థాయిలో మేట్లు బాధ్యతగా వ్యవహరించినప్పుడే కూలీలకు సరైన న్యాయం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి అన్నారు. మండల పరిధిలోని 50 మంది కూలీలకు ఒకరు చొప్పున ఎంపిక చేసిన మేట్‌లకు సోమవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలను చైతన్యపరిచి, వారికి పని కల్పించడంలో మేట్‌లు ముందుండాలని సూచించారు. అనంతరం ఏపీఓ రామారావు మేట్‌లకు విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పని ప్రదేశంలో కూలీల హాజరును మొబైల్ యాప్ ద్వారా ఏ విధంగా నమోదు చేయాలి, ఫోటోలను ఎలా అప్‌లోడ్ చేయాలి అనే అంశంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. పని ప్రదేశంలో పనుల కొలతలు తీసుకోవడం, మస్టర్ రోల్స్‌ను పక్కాగా నిర్వహించడం, గరిష్ట వేతనం వచ్చేలా కూలీలకు పని విభజన చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు సహాయకారిగా ఉంటూ, పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలను పర్యవేక్షించాలని



సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కూలీకి పని కల్పించేలా వారిని చైతన్యపరిచి ఫీల్డ్ కు తీసుకురావాల్సిన బాధ్యత మేట్‌లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పెనుబల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47 ఆవిర్భావ దినోత్సవం సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ రెడ్డి, పేర్ల మహేష్, చెక్కిలాల మంగేశ్వరరావు, కాటిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వి ఎం బంజర్, లంకపల్లి, ఏరుగట్ల, మండాల పాడు గ్రామాలలో బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.



## విపత్తులపై అవగాహన... సన్నద్ధతతోనే ప్రాణ, ఆస్తి నష్టం నివారణ

**- సమావేశంలో కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**




విపత్తులపై సరైన అవగాహనతో పాటు ముందస్తు సన్నద్ధత ఉంటేనే ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. సామాజిక చైతన్యం లక్ష్యంగా జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న ఫెమిలియరైజేషన్ ఎక్సర్‌సైజ్ (ఫామెక్స్)-2026 కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని ఆమె సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఫామెక్స్-2026 నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ శాఖల అధికారులతో, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలసి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ బిటన్ సింగ్ సారథ్యంలో బృంద సభ్యులు పాల్గొన్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరదలు వంటి విపత్తులకు గురయ్యే ప్రాంతాలను గుర్తించడం, ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక (డీడీఎంపీ) అమలు, రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీరాజ్, పోలీస్, రవాణా, ఆర్ బీ, ఇరిగేషన్, వ్యవసాయం తదితర శాఖల సమన్వయంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రజల్లో విపత్తులపై అవగాహన పెంపొందించేందుకు, ఎన్‌డీఆర్‌ఎఫ్ పాత్రను ప్రజలకు చేరవేయేందుకు ఫామెక్స్ కార్యక్రమాలు కీలకమని అన్నారు . షెడ్యూల్ ప్రకారం రేపటి నుండి 15 రోజులపాటు గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రభావిత ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలలో అవగాహన, సన్నద్ధత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకేఎస్), ఆపద మిత్ర, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫామెక్స్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భద్రతా చైతన్యం పెరుగుతుందని, విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ బిటన్ సింగ్ తెలిపారు. విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రాథమిక చికిత్స, నేలకూలిన నిర్మాణాల్లో శోధన మరియు రక్షణ చర్యలు, రసాయన, జీవ విపత్తులకు స్పందన, అగ్ని ప్రమాదాలు, తుపాన్లు, భూకంపాలు వంటి పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరవు, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మహీందర్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సభ్యులు గోవిందరావు, జగదీష్, రంజిత్, ఎస్ డి ఆర్ ఎఫ్ సభ్యులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం

**సారపాక, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలి నందు సోమవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం గురించి వారు మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంచి పరిపాలన చేస్తూ ప్రపంచ దేశాలలో ప్రజాదరణ పొందిన వ్యక్తి అని కొనియాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త సమయం ఇచ్చి పార్టీకి పనిచేసే తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారం లోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాస్ గౌడ్, గడ్డం సతీష్, దుప్పటి సురేష్, వెలిశెట్టి రామారావు, కేసుపాక శ్రీనివాస్, జక్కం సత్యనారాయణ, యాదవుల గోవర్ధన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బిజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు

**- కేసిర్ పాలనను తలపిస్తున్న కాంగ్రెస్**

**- పరిపాల నిధుల కేటాయింపులో చిన్నచూపు**

**- ఏజెన్సీ ప్రాంతాల్లో అనాదిగా అన్యాయం**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:






తరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, పోపిడీకి గురవుతున్న దళితులంతా సంఘటితమైన నాడే సమస్యలను అదిగమించే అవకాశం ఉంటుందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్ అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ డిహెచ్పీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేన అనీల్ మాట్లాడుతూ... అంటరాని తనం అనే అమానవీయ దురాచారానికి దళితులు తరతరాలుగా బలైపోతున్నారని, సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్నారని, దీనిని తప్పికొట్టేందుకు దళితులంతా ఏకం కావాలన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు అణిచివేతకు గరువుతున్నారు. దేశంలోని నరేంద్రమోడి పాలనలో దళితులపై దాడులు 400 రెట్లు పెరిగాయని, ఉత్తర భారతంలో దళితులపై జరుగుతున్న అగాయిత్యాలు వర్ణించతరం కాదన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, కూల నిర్మూలన కాగితాలకే పరిమితమైందన్నారు. డా.బి. ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు పాలకుల విధానాల వల్ల అపహాస్యం పాలవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పాలకులు పాతరవేస్తూ ప్రైవేటీ కరణవైపు మొగ్గు చూపుతున్నారని, తద్వారా దళితులు ఉపాధి అవకాశాల్లో వెనుక్కు నెట్టబడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్ సౌకర్యం ఉద్యోగ అవకాశాలు పొందే దళితులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో పాలన సాగిస్తున్న బిజేపి ప్రభుత్వం దేశంలో రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కనీసం రెండు వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ... రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్దంగా కేటాయిచాల్సిన 20శాతం నిధులను ఏనాడూ కేటాయించలేదని, అరకొర కేటాయింపులు కూడా దళిత వర్గాల సంక్షేమానికి వినియోగించకుండా పాలకులు దారిమళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన నిధుల్లో గణనీయమైన తగ్గింపు, కోతలు విధింపుతో వివక్షత కొనసాగుతోందన్నారు. 201718లో ఎస్సీ సబ్ ప్లాన్ రద్దు చేయడం ద్వారా బిజేపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశంలో 58 శాతం మంది దళితులు భూములేని వారు ఉన్నారని, దళితులు సాగు చేసుకుంటున్న భూముల్లో 50 శాతానికి పైగా నీటి సదుపాయం లేదని, దళిత జనాభాలో 65 శాతం ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో తరాలుగా జీవనం సాగిస్తున్న దళితులు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో కూడా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజనులతో పాటు జీవనం సాగుతున్న దళితుల పోడు భూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో అధికారంలోనికి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో దళితులు భూములను లాక్కుందని, ఊరి చివరిన సాగుచేసుకునే దళితుల భూములను స్మశాన వాటికలు, పార్కులు, వనాల పేరుతో లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన వెంటనే భూమిలేని నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మాట తప్పారని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ పాలన ఉందని, ఎన్నికల హామీలో భాగంగా దళితులకు చెవళ్ల డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నిలుపుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దళితుల ఆర్థిక, రాజకీయ సమాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత నిర్మూలన కొరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు, పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందు కోసం ఈ నెల 17,18 తేదీల్లో వరంగల్ వేదికగా జరిగే డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రథం చేయాలన్నారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్తో పాటు దళిత సామాజిక వర్గానికి చెందిన నూతన కార్పోరేటర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె రత్నకుమారి, మోహన్ రావు, ధనలక్షీ ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్షలు విజయవంతం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:





తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఏ. ప్రవీణ్ కుమార్ గుర్తింపుతో భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సిఈఆర్ క్లబ్ లో నిన్న తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడ్ పరీక్షలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి గ్రీన్ బెల్ట్కు భవదీప్, భవిత, రాహిత్య, రాణి, యువన్ చంద్రలు అర్హత సాధించారు. బ్లూ బెల్ట్కు రామ్ వికాస్, అక్షయ్, లక్షీ ్మ, ప్రణతి, ప్రణవి ఎంపికయ్యారు. రెడ్ బెల్ట్కు భవిష్ చంద్ర, మిథున్ రాజ్, భవిజ్ఞ, అమృత, వర్షిని అర్హత పొందారు. విజేతలను అభినందిస్తూ జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఎం.డి. మక్బూల్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. రమేష్ కుమార్, ట్రెజరర్ ఎస్. కె. యాకుబ్ పాషా, రవి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరియమ్మ, రాము, క్లింట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్లో చేరడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని జిల్లాలో తైక్వాండో క్రీడ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి తప్పక చేస్తామని వారు తెలిపారు.

# అంగన్వాడిలలో సౌకర్యాలు మెరుగుపడటానికి కృషి చేస్తా

- పాత పాల్వంచ గడియకట్టలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలన

- కార్పొరేటర్ కొత్వాల విమలా దేవి

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



అంగన్వాడిలలో సౌకర్యాలు మెరుగుపడటానికి కృషి చేస్తానని పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. సోమవారం పాత పాల్వంచ 46 వ డివిజన్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని విమలాదేవి పరిశీలించారు. బడికి సంసిద్ధత కార్యక్రమం చేపట్టి, పిల్లలతో, తల్లితండ్రులతో మాట్లాడారు. పిల్లల ఎత్తు, బరువు తూకాలను చూసారు. బాలామృతం, కోడి గుడ్డు, పల్లీ చిక్కీస్ పంపిణీ చేశారు. కేంద్రం నిర్వహణ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విమలా దేవి మాట్లాడుతూ... అంగన్వాడీల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నిర్వాహకులు జి. పద్మ, పి. నాగమణి, పి. రాజ్యలక్షి ్మ, ఆర్పి యాటా అరుణ, వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, ఆయా నాగలక్షి ్మ, కాలనీవాసులు మసనం శరత్, బూసి శ్రీను, గడదాసు నాగలక్షి ్మ, దాడి కృష్ణవేణి, డి.ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

కొత్తగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



బీజేపీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి బీజేపీ జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... 1980 ఏప్రిల్ 6 న ప్రారంభం అయిన బీజేపీ దేశం అంత విస్తరించి 14 కోట్ల కార్యకర్తల తో ప్రపంచం లోనే అతి పెద్ద రాజకీయ పార్టీ గా అవతరించింది నరేంద్ర మోదీ నాయకత్వంలో నేడు 20 రాష్ట్రాలలో అధికారంలో ఉందని, వరుసగా మూడు సార్లు నరేంద్ర నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది. అంత్యోదయ లక్ష ్యం తో చిట్ట చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటమే బీజేపీ లక్ష ్యం మోడీజీ నేతృత్వంలో లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను నేడు నాలుగో స్థానంలో తీసుకొని వచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వంది నరేంద్ర మోడీ ది రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని దాని కోసం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకి ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు పోరాటాలు చేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు జీవీకే మనోహర్ చుంచుపల్లి అధ్యక్షులు బలగం శ్రీధర్, పైడిపాటి రవీందర్, వెంకన్న నాయక్, జల్లరపు శ్రీనివాస్, సముద్రాల గాయత్రి, ధారావత్ విష్ణు ప్రియ, జజ్జూరు మోహన కృష్ణ, రమణ, నరహరి, బండి వీరస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "దేశం ప్రథమం.. ఆ తర్వాతే పార్టీ.. చివరగా మనం" ఇది కేవలం నినాదం కాదు, ప్రతి బిజెపి కార్యకర్త నరనరాన జీర్ణించుకున్న జీవన వేదం అని అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జాతీయవాదం, దీనదయాళ్ అంత్యోదయ, వాజ్ పేయి సుపరిపాలన.. వీటన్నింటి కలయికే నేటి మోదీ ఖివికసిత్ భారత్ఖి సంకల్పం అని అన్నారు. బీజేపీ పార్టీ ఎన్నో అవమానాలు, దాడులు, బలిదానాలను దాటుకుని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష ్మణ్, లింగగిరి వెంకట్రామయ్య, రాజా, బానోత్ బాలాజీ, కాకటి సీతారాములు, భట్టు అశోక్, రామినాయుడు, సంకినేని రుద్ర, కొత్తపల్లి విజయ్, శేఖర్, గార్లపాటి కిరణ్, అజ్మీరా రాము, రాజు, శేఖర్, విజయ్, హాథిరామ్, శ్రీను, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## .. మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

**ఎర్రుపాలెం. ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

సోమవానం ఉదయం ఎర్రుపాలెం సొసైటీ నందు పిఏసిఎస్ ఎర్రుపాలెం ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతుల మీదుగా ప్రారంభించినారు. అనంతరం చైర్మన్ బండారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన మాటకు కట్టుబడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ



అధికారులు సీఈఓ శివారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కంచర్ల వెంకట నరసయ్య, మధిర రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు చావా రామకృష్ణ , ఎర్రిపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు మూర్పురి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు మల్లెల లక్ష్మణరావు ,సర్పంచ్‌లు, నంద్రు అశ్విని ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బుడేటి బాబురావు, ఆత్మా కమిటీ డైరెక్టర్‌లు, మండల రైతులు పాల్గొన్నారు..

## జాలిముడి కాలువల మరమ్మత్తులకు రూ.5.05 కోట్లు

### - త్వరలోనే ప్రారంభం కానున్న పనులు

**మధిర ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మానస పుత్రిక వేలముడి ప్రాజెక్టు పూడి ఎడమ కాలువల మరమ్మతులకు రూ. 5.05 కోట్లు నిధులను డిప్యూటీ సీఎం మంజూరు చేశారు. కాలువల మరమ్మత్తులతోపాటు ప్రాజెక్టు వద్ద అవసరమైన పనులు, పూడికతీత పనులకు సంబంధించి ఈ నిధులను వెచ్చించనున్నారు. కాగా జాలిముడి ప్రాజెక్టు పదేళ్ల కాలంగా ఎటువంటి మరమ్మతులకు నోచుకోకపోవడంతో పాటు లిఫ్ట్ స్కీమ్ ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వైరా నదిపై 2012 13 ప్రాంతంలో జాలిమూడి ఆనకట్ట నిర్మాణం ద్వారా సాగు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రతిష్టాత్మకంగా సుమారు 90 కోట్ల అంచనా తో ఆనకట్ట కుడి ఎడమ కాలువల నిర్మాణాలు, సృజల స్రవంతిపనులు చేపట్టిన సంగతి తెలిసిందే. తిరిగి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో సాగునీటి సాగునీటి వనరుల పునరుద్ధరణ నూతన లిఫ్ట్ స్కీముల ఏర్పాటుకు డిప్యూటీ సీఎం నిధులు కేటాయించడం జరుగుతుంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని వైరా రిజర్వాయర్ మళ్ళించి ఈ ప్రాంతంలో రెండవ జోన్ కింద బోనకల్ మధిర ఎరుపాలెం మండలాలను పూర్తిస్థాయిలో సాగుకు యోగ్యంగా చేసేందుకు డిప్యూటీ సీఎం ఇటీవల వంగవీడు వద్ద



సుమారు 630 కోట్ల అంచనా తో జవహర్ లిఫ్ట్ స్కీమ్ నిర్మాణం చేపడుతున్న సంగతి తెలిసిందే. భవిష్యత్ తరాలకు సాగు తాగునీటి సమస్య తలెత్తకుండా జరుగుతున్న కృషి పట్ల రైతాంగం ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా జాలిమూడి ఎడమ కుడి కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో త్వరలోనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయనున్నారు. పనులు శరవేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఉండడంతో ఇరిగేషన్ అధికారులు సోమవారం ప్రాజెక్టు ప్రాంతాన్ని కూడి ఎడమ కాలువలను ఎస్ ఈ జీ.వాసంతి డి ఈ వెంకట నాగ బ్రహ్మయ్య మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, దుంప వెంకటేశ్వర రెడ్డి , డైరెక్టర్ అద్దంకి రవికుమార్ చిలువేరు బుచ్చిరామయ్య జాలిముడి గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ తడికమల్ల ప్రభాకర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు తదితరులు ఉన్నారు.

## నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

### - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన చైర్ పర్సన్

**మధిర ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ. 130 కోట్ల అంచనా తో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో త్వరితగతిని పూర్తి చేయాలని చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో చేపడుతున్న అభివృద్ధి ఆమె స్థానిక వార్డు కౌన్సిలర్ రమణ నాయక్ తో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని మధిర మున్సిపాలిటీ పరిధిలోని పట్టణాన్ని మోడల్ గా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించేలా పూర్తిస్థాయిలో అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలని ఆమె సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల విషయంలో ప్రజల్లో ఉన్న



అనుమానాలను నివృత్తి చేస్తూ భవిష్యత్ తరాలకు పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా పారదర్శకతతో నిర్మాణాలు చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే ముంపు ప్రాంతాల అభివృద్ధి కై కేటాయించిన నిధులు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించిన 15 కోట్ల నిధులతో చేపడుతున్న పనులు నాణ్యతతో కొనసాగాలని ఆమె ఆదేశించారు. మున్సిపల్ ఏ ఈ హుస్సేన్,యూజిడి అధికారులు,యు జి డి కాంట్రాక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రజా సంక్షేమం కోసం బిజెపి కట్టుబడి ఉంది

### - 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర నాయకులు గల్లా

**మధిర ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

47 ఏళ్లుగా దేశం కోసం ధర్మం కోసం ప్రజా సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తున్నదని భవిష్యత్తులో దీనికోసం కట్టుబడి ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ చౌదరి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మధిర మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో 12 13 17 18 వార్డుల్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో ధర్మం కోసం ప్రజల సంక్షేమం కోసం దేశ అభ్యున్నతి కోసం విశ్వ గురువుగా చేస్తున్న కృషి ప్రపంచ దేశాల్లో కొనియాడ పడుతున్నదని అన్నారు. ప్రస్తుతం ఇద్దరూ వాతావరణం మేలుకొన్న పరిస్థితుల్లో కూడా దేశాన్ని ఇటువంటి ఆర్థిక సంక్షేమం లేకుండా దేశ రక్షణ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఆర్థిక రంగాన్ని బలోపేతం చేస్తున్న ఘనత బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వానిదే



అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో శాంతి స్థాపనతో పాటు అరాచక శక్తుల జాడ లేకుండా ప్రజలు శాంతిభద్రతలతో సంతోషంగా జీవించేందుకు అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అనుభవించే దిశగా నరేంద్ర మోడీ నేతృత్వంలో కృషి జరుగుతున్నదని అన్నారు.వికసిత్ భారత లక్ష ్యంగా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.టౌన్, రూరల్ అధ్యక్షులు శివరాజు సుమంత్ , గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా కార్యదర్శులు, రామిశెట్టి నాగేశ్వరరావు,కుంచం కృష్ణారావుజిల్లా నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, చిలువేరు సాంబశివరావు,పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, అర్జున్ రావ, మండల్ నాయకులు పబ్బతి సురేష్ , పగడాల నాగేంద్రబాబు, చక్రవర్తుల వరద రాజన్ బొడ్డు మాధవ సాయి, దుగ్గిదేవర మణికంఠ, గడ్డం భవాని, బొడ్డు రామకృష్ణ, దార్ల ప్రభుదాసు, గౌజుద్దీన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక చౌదరి నిధులతో సిసి రోడ్లకు శంకుస్థాపన

**మధిర ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



రాజ్య సభ్యురాలు రేణుక చౌదరి ఎంపీ లాడ్స్ నిధులతో మండల పరిధిలోని నిదానపు్నర గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఐదు లక్షలతో చేపడుతున్న ఈ పనులను గ్రామ నాయకులు జల్లేపల్లి ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు గ్రామ సర్పంచ్ వెంపటి రత్నకుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. జవ్వాజి ఆనందరావు మాట్లాడుతూ రేణుక చౌదరి కృషి తో గతం లో మధిర నిదానపురం వరకు బీటి రోడ్లు నిర్మాణం జరిగిందని సిసి రోడ్లు స్కూల్ బిల్డింగ్ మంజూరు చేశారని తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రధాన అభివృద్ధిగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్లపూడి అప్పారావు, మాజీ సర్పంచ్ లు బాధాకృష్ణారెడ్డి, గుండ వీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్. కె జాకిర్, చల్లా వెంకటరెడ్డి,ఏ సామి రెడ్డి ,ఎస్.కె సలాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతోంది

### - ఎమ్మెల్యే ఆదినారాయణ బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా అను 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రత్యేక నమోదు కార్యక్రమ కరపత్రాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు ఆదినారాయణ ఆవిష్కరించారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మోలిక సదుపాయాలు. విద్యా నాణ్యతతో పాటు విద్యార్థులు నమోదుల మెరుగుదలపై దృష్టి సారించి. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో బడిబాటను ప్రారంభించిందని. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించడం జరుగుతోందని తెలియజేశారు. నివాస ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం చేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజాపాలనలో భాగంగా మండలంలోని ఒడ్డుగూడెం, మర్రిగూడెం, అబ్బుగూడెం పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణలను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సమావేశములో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి మ్మ, ఎంపిఓ షబ్నా, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహ రెడ్డి, పెద్దిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉపసర్పంచ్ వేముల నరేష్, గ్రామస్తులు వేముల రమణ, సయ్యద్ అహ్మద్, దస్తగిరి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకరమహదేవన్, తదితరులు పాల్గొన్నారు.



## బంజారాల ఆచారాలను కాపాడుకోవాలి...

### - ఘనంగా బుడియా బాపు ఉత్సవ జాతర...

### - జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్..

లక్ష్మీ మ్రదేవిపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు వారి ఆచారాలను ఎల్లప్పుడూ పాటించాలని బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్ కోరారు. సోమవారం లక్ష్మీ మ్రదేవిపల్లి మండలంలోని మునియా తండా గ్రామంలో జరిగిన బూడియా బాపు జాతర ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బట్టు సోమిలి, నాను దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతరలో పలువురు సాధువులు కలిసి భజనలు పూజలు భోగ్ బండారు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. మహబూబాద్ జిల్లా మన్యగూడెం బూడియా బాపు ఆలయం నుండి రాగు సాదు, శిష్య బృందం సాధులు విచ్చేసి



ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏడాది గుడియా బాపు జాతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. గణేష్ మహారాజ్ పూజలు చేసారు ఈ కార్యక్రమంలోమునియ తండా బట్టు సోమలి నాను రఘు సాదు బాలాజీ సాదు వాళ్ల సాదు సక్రాం సాదు మీటీయా సాధు రెడ్డి సాదు భాద్రు సాదు, అనూష మాత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అంకిత్...

కొత్తగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: స్థానిక ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అదనంగా, వినియోగించని విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు. సబ్సిడీ వివరాలను తెలియజేస్తూ, 2 కిలోవాట్ వరకు ప్రతి



కిలోవాట్‌కు రూ.30,000 3 కిలోవాట్, అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ.18,000 సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్‌సైట్ లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్సీ జి. మహేందర్, టీజీఆర్ఈడీసీఓ జిల్లా మేనేజర్ పి. అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం మంజూరయ్యేలా కృషి చేస్తా..

### - కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి

సుజాతనగర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి సోమవారం సుందరయ్య నగర్ లో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాన్ని అద్దె భవనాల్లో , చిన్న చిన్న గదుల్లో నిర్వహిస్తూ వచ్చారని తద్వారా పలుమార్లు అంగన్వాడీ కేంద్రాన్ని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇకపై ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంగన్వాడికి వచ్చే బాలింతలు, గర్భిణి స్త్రీల వివరాలు మరియు వారికి ఇస్తున్న పోషకాహార వివరాలు తెలుసుకొని వారికి సక్రమంగా అందుతున్నాయి,లేనిది వాకబు చేసి రిజిస్టర్లు పరిశీలించారు, అంగన్వాడి





సెంటర్ లో ఉన్న పిల్లలకు విద్య బోధిస్తున్న తీరు మరియు వారికి ఇస్తున్న పౌష్టికాహారం వివరాలు తీసుకొని వారికి సకాలంలో అందించాలని తెలియచేసారు. 13 నుండి 18 సవత్సరాల మధ్యలో వయసు ఉన్న యువతులకు వేరుశనగ చిక్కిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆహార భద్రతపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు...

### - ఆహార భద్రత అధికారి శరత్

కొత్తగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఆహార భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించబడినట్లు జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ మ్రదేవిపల్లి నుండి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించగా సుమారు 75 మంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా సురక్షి త ఆహారం వినియోగం, పరిశుభ్రత ప్రమాణాల ప్రాముఖ్యత, నాణ్యమైన ఆహార పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఎక్స్‌పో నిర్వహించి, ఆహార భద్రతా నియమాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి అధికారులు ప్రత్యక్షంగా వివరణలు అందిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. నమోదు మేళా నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నమోదు చేపట్టి, ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై మార్గదర్శకాలు అందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల వంట కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పోషకాహారం తయారీ, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రతా నియమాలపై సమగ్ర అవగాహన కల్పించారు.అనంతరం రిజిస్టషన్ పత్రాలు అందజేశారు.



## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

### - క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం

### - కొత్తగూడెంలో బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కుతుందని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లోగల పాత కొత్తగూడెం ప్రాంతంలో " ఎస్ అండ్ టి బూమ్ బూమ్ స్ట్రైకర్స్" బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. ప్రతిరోజు తమకి ఇష్టమైన క్రీడను ఎంచుకొని సాధన చేస్తే చదువుతోపాటు క్రీడల్లో రాణించగలిగే ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం అభివృద్ధి చెందుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనసాగిస్తున్న రోజుల్లో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడా మైదానాల వైపు అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు తమ పిల్లల పట్ల చదువులో ఎలాంటి ప్రోత్సాహం అందిస్తున్నారో.. క్రీడల వైపు సైతం అదే విధంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించారు. ఇలాంటి ఇండోర్ బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులు డి. వెంకటస్వామి, మహమ్మద్ అస్లాం లను ప్రత్యేకంగా





అభినందించారు. అనంతరం కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. యువత క్రీడల పట్ల ఆకర్షితులై ఇలాంటి బాక్స్ క్రికెట్ ను సద్వినియోగం చేసుకొని వారి యొక్క క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవాలని అన్నారు. అదేవిధంగా 11వ డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే, భవిష్యత్తులో క్రీడా రిజర్వేషన్ తో పాటు జీవితాల్లో త్వరితగతిన స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సూచించారు. ప్రతి విద్యార్థి, విద్యార్థిని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం బాక్స్ క్రికెట్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బ్యాటింగ్ చేయగా మేయర్ మూడ్ గణేష్ బౌలింగ్ చేసి ఈ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రమంలో నిర్వాహకులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిధులను శాలువాతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాక్స్ క్రికెట్ కు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆహ్వానించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బ్యాండ్ భవాని, గోనె సురేష్, 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి,సహాయకులు గుణ సురేష్, మహమ్మద్ సిరాజ్, హసన్ కుమార్, మహమ్మద్ అలీ, యాకూబ్ పాషా, భాను ప్రసాద్,అయోధ్య, శ్రీకాంత్,వికాస్, అలీమ్, అక్రమ్, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో బీజేపీ బలోపేతానికి కృషి

**ఖమ్మం ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘటనామహామంత్రి చంద్రశేఖర తివారి, రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు ఆధ్వర్యంలో పసుమర్తి సతీష్ పార్టీ కండువా ధరించారు. అనంతరం చిరు సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు ఖమ్మం నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సతీష్‌కు దిశానిర్దేశం చేశారు. దీనిపై స్పందించిన పసుమర్తి సతీష్ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఖమ్మం నగరంలో పార్టీ విస్తరణకు కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు



అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# పీపుల్స్ మార్చ్ మూడేళ్ల సభకు ఖమ్మం నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**- భట్టి పాదయాత్ర తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మకం**

**- నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఈ సభకు హాజరయ్యేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కూడా శ్రేణులతో కలిసి సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, 2023 మార్చి 16న ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. 108 రోజుల పాటు 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా 1362 కిలోమీటర్ల మేర మండుటెండలోనూ, అకాల వర్షాల మధ్యనూ భట్టి విక్రమార్క సాగించిన ఈ పాదయాత్ర ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ఈ సభ కూడా అదే పోరాట స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసే వేదికగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, భానోత్ బాలాజీ నాయక్, కోసూరి శ్రీనివాస్, నూతి వెంకటేశ్వరరావు, మూడుముంతల గంగరాజు యాదవ్, బాబు జానీ, గజ్జి సూర్యనారాయణ, గుమ్మా రోశయ్య, వేల్పుల మురళి, శేఖర్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బోయిన వేణు, రాజీవ్ గాంధీ, గోపాల రావు, పెరుగు ప్రసాద్, పోతురాజు సురేష్, ప్రసాద్, కేతేపల్లి నాగేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, రాము, కోటేశ్వర రావు, కృష్ణారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఇందిరమ్మ ఇళ్లపై మిషన్ మోడ్‌లో పని చేయాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఏప్రిల్ 10, 17, 24, 30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు. గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు. గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు. జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పిడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూదాన్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- రైతులకు ఇచ్చిన భూమిలో ఇండ్ల నిర్మాణాలు చేయటం సరైంది కాదు**

**- పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు భూమి అప్పగించాలి**

**- విలేకర్ల సమావేశంలో బోధన్ రైతుల ఆవేదన**

**ఖమ్మం ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**



ఖమ్మం వెలుగుమట్ల భూధాన్ భూమిలో భూదాన్ బోర్డు వారు 31.7 ఎకరాల భూమిని 27 మంది నిరుపేద రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని, 1953 నుంచి 1960 మధ్యకాలంలో ఈ భూములను సాగు కోసం నిరుపేద రైతులకు ఆనాడు అప్పగించటం జరిగిందని బోధన్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూధన్ రైతులు వారి కుటుంబ సభ్యులు బందెల వెంకన్న, బందెల కృష్ణ, రెంటపల్లి మోతరయ్య, ఎస్ కే జానీ మియా లు మాట్లాడుతూ... బోధన్ బోర్డు వారు 1953 నుంచి 1960 సంవత్సర మధ్య కాలంలో పుట్టకోట, గొల్లగూడెం, గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన 27 మంది నిరుపేదలకు సర్వే నెంబర్ 147, 148, 149 సర్వే నెంబర్లలో 31.7 ఎకరాల భూమిని దానంగా సాగు కోసం ఇచ్చారని తెలిపారు. శీలం మంగయ్యకు రెండు ఎకరాలు, షేక్ సైదులు కు ఎకరం 20 కుంటలు, హాబీ కి రెండు ఎకరాలు, రెడ్డి బోయిన రంగయ్యకు రెండు ఎకరాలు, బందెల లక్ష్మయ్యకు ఎకరం, షేక్ అక్బర్ సాబ్ కు రెండు ఎకరాలు, మద్దెల లచ్చయ్యకు ఎకరం, యలీజాల పున్నయ్యకు ఎకరం, మహమ్మద్ ఖాసిం కు ఎకరం 20 గుంటలు , దోమల అచ్చయ్యకు రెండు ఎకరాలు రెంటుపల్లి సుబ్బయ్యకు రెండెకరాలు, పల్నాటి చంద్రయ్యకు రెండు ఎకరాలు ఇలా 27 మందికి భూధాన్ బోర్డు వారు పంట సాగు చేసుకునేందుకు వ్యవసాయ రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని వెల్లడించారు. గత ఏడు సంవత్సరాల క్రితం కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యానికి దిగి మా భూములలో గుడిసెలు వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకున్న తమను తమ కుటుంబ సభ్యులను కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి కొట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఆ గుడిసెలను తొలగించి గుడిసెలు కోల్పోయిన వారికి అదే స్థలంలో ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కు కలిగిన రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా మా భూములను ఎలా ఇతరులకు కేటాయిస్తారని ప్రశ్నించారు. పహాని, పట్టాదారు పాసుపుస్తకాలు హక్కు కలిగి ఉన్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారు జోక్యం చేసుకొని భూములు కోల్పోయిన నిరుపేద రైతులమైన తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో దోమల నాగరాజు, పర్నాటి బుచ్చి రాములు, లకావత్ నాగేశ్వరరావు, దోమల రాము, గండికోట మనీ, కుర్ర రామ సైదులు, ఎస్కే జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో మబ్బులు, రైతన్నల గుండెల్లో గుబులు

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 06:** ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోతకు వచ్చే సమయంలో వాతావరణంలో నెలకొన్న మార్పులకు పంట నేల రాలి నష్టపోయే ప్రమాదం నెలకొంది. మండల వ్యాప్తంగా ఇప్పటికే వరి కోతలు మొదలైనా రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక పచ్చి ధాన్యాన్ని దళారులకు వారు అడిగిన రేటుకి అమ్ముకొని నష్టపోతున్నారు. ఈ సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే రైతన్నలకు ఆర్థికంగా ఆసరాగా ప్రభుత్వం ఉండేదేమో. సోమవారం వాతావరణం ఒక్కసారి మారి సన్నపాటి జల్లులు మండల పరిధిలో అక్కడక్కడ పడ్డాయి. రాబోయే రోజులలో అకాల వర్షాలు పడినట్లయితే పండించిన పంటను కాపాడుకోలేక రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికేపెట్టుబడి వ్యయం పెరిగడమే కాకుండా ఆరుగాలం కష్టపడిన కోత కోసి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు పడటంతో రైతన్నలు ఆర్థికంగా



నష్టపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొని వారిని ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

# మణుగూరులో పర్యటించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు లో పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా మణుగూరు లో నిర్మాణ దశలో ఉన్న నూతన



పోలీస్ స్టేషన్ భవనం తో పాటు సిబ్బంది క్వార్టర్స్ పరిశీలించారు. ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్ భవనం త్వరగా పూర్తి చేసేందుకు పోలీస్ శాఖ అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయన తో పాటు మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి, సిఐ నాగబాబు, సీఐ శ్రీనివాస్ ఎస్సై శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన హెచ్ఆర్సీ ప్రతినిధులు

**మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 6:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ ఆర్ సీ ) సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా ఇంచార్జ్ శిరీష నాయకత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ ఆశ, తరంగిణి , డిస్ట్రిక్ట్ సెక్రటరీ



ఉమా , అదనపు సెక్రటరీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్స్ కౌన్సిలింగ్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:** మణుగూరు ఏరియా లోని సింగరేణి ఉద్యోగులు నివాసముంటున్న పీవీ కాలనీలోని ఎంసీ, టీ 2 టైప్ క్వార్టర్స్ ను మెడికల్ గ్రౌండ్స్ ద్వారా ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఎస్ఓ టు జీఎం కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియా క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటీ అధికారి, ఎస్ వో టు జీఎం బి. శ్రీనివాస చారి సమక్షంలో జరిగిన ఈ కౌన్సిలింగ్ లో ఎంసి టీ2 టైప్ క్వార్టర్స్ పై భాగంలో నివాసముంటున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు అనారోగ్యం కారణాల వల్ల మెట్లు ఎక్కి దిగడానికి ఇబ్బంది పడుతున్నవారికీ పై క్వార్టర్ నుండి క్రింది క్వార్టర్ కేటాయిందాలని 27 మంది ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ఆయా దరఖాస్తులలో పేర్కొన్న విధంగా అనారోగ్య కారణాల ధృవీకరణ పత్రాలను కంపెనీ డాక్టర్ పరిశీలించిన అనంతరం అర్హత గల ఉద్యోగుల జాబితాను రూపొందించడం జరిగిందని, క్రింది క్వార్టర్స్ ఖాళీలను బట్టి సీనియారిటీ



ప్రకారం క్రింది క్వార్టర్ కేటాయించడం జరుగుతాయని అధికార ప్రతినిధి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ రమణయ్య ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, డివై. ఎస్ఈ (సివిల్) డి. వి. ఎస్. ఎన్ ప్రవీణ్ , జూనియర్ అసిస్టెంట్ వినయ్ కుమార్, క్వార్టర్స్ సెక్యూరిటీ సిబ్బంది బి రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలంలో ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన

**- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**- ఇందిరమ్మ ఇళ్లుల గృహప్రవేశ కార్యక్రమం**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 06;** అశ్వాపురం మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ల గృహప్రవేశ కార్యక్రమం, కల్యాణలక్ష్మి ్ర, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకుల శుభకార్యాలలో వారు పాల్గొన్నారు. మొదటగా అశ్వాపురం గ్రామపంచాయతీ లోని ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారులు కన్నెబోయిన మంగమ్మ, బెజ్జనబోయిన నాగమణి ఇల్లులు నిర్మాణం పూర్తి చేసుకోవడంతో వారి ఇళ్ళు లను ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రతి అర్హుడుకి ఇల్లు వందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వాపురం రైతు వేదిక లో కళ్యాణ లక్షి ్ర, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులకు తహసిల్దార్ మణిధర్ పుష్పగుచ్చాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 39 మంది లబ్ధిదారులకు 39,04,524 రూపాయల విలువైన చెక్కులను వారికి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడపడుచులకు వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగంగా చరిత్రలో నిలుస్తుందని ప్రశంసించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అశ్వాపురం మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మంగళ చేలక గ్రామంలోని పార్టీ సభ్యులు కూరం రాజులు రాజమ్మ దంపతుల కుమారుడు హరీష్, నవ్య దంపతుల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ



కార్యక్రమాలలో తహసిల్దార్ మనిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, ఏఈ ఉదయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, గొల్లపల్లి నరేష్ కుమార్, సర్పంచ్ లు బానోత్ సదర్ లాల్, మచ్చ నరసింహారావు, ఎనిక ఉషారాణి, ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6 :**



మణుగూరు పీ హెచ్ సీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో ఈ నెల 6 వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న ఆరోగ్య కార్యక్రమాల లో భాగంగా సోమవారం ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే సందర్భంగా హాస్టల్ లో వంట వండే వారు ఇతర కాంటిజెంట్ వర్కర్స్ కు ఫుడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించి పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సునీల్ సూచించారు .అనంతరం వంటశాలను, స్టోర్ రూమ్ పరిశీలించి తగు సూచనలు చేసి ఆ తర్వాత భగత్ సింగ్ నగర్, శేషగిరి నగర్, పైలెట్ కాలనీ లో జరుగుచున్న ఎన్ సీ డీ స్క్రీనింగ్లో పాల్గొని షుగర్, బీపీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పరంగిణీ , హెచ్ ఎం మహా లక్షీ ్ర, రాంప్రసాద్, కృష్ణ, అనిత , రమణ , సమ్మక్క , వినయ్ , మనీషా తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులకు నీటి వసతి

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 06;**



వేసవిలో వన్యప్రాణుల దాహార్తి తీర్చటంకోసం అశ్వాపురం రేంజ్ తుమ్మల చెరువు బీట్ లోని సాసర్ పిట్ లను సోమవారం అటవీశాఖ సిబ్బంది నీటితో నింపారు. మొండికుంట గ్రామ పంచాయతీ వారి సౌజన్యంతో అటవీ శాఖ బీట్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో వేసవిలో మూగజీవాలకు త్రాగు నీటి కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఈ సాసర్ పిట్ లను నీటితో నింపారు. మూగ జీవాల దాహార్తి తీర్చటం కోసం, వన్య ప్రాణుల సంరక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి పలువురు అభినందనలు తెలిపారు.

## తహశీల్దార్‌గా డి కిషోర్ బాధ్యతలు స్వీకరణ

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



మండల నూతన తహశీల్దార్‌గా డి కిషోర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన రామక ష్ణ బదిలీ కాగా ఆయన స్థానంలో డి కిషోర్ నియామకం అయ్యారు. కాగా డి కిషోర్ స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## పేటలో వడగళ్ళ వాన - గాలివాన బీభత్సం

## విరిగిపడ్డ చెట్లు, నేలకొరిగిన స్తంభాలు

## స్తంభించిన జనజీవనం





**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గత కొద్దిరోజులుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న ప్రజలకు వరుణుడు ఉపశమనం కలిగించినప్పటికీ, భారీ ఈదురు గాలులు భయాందోళనకు గురిచేశాయి. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై, చీకట్లు కమ్ముకున్నాయి. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, మధ్యాహ్నం అయ్యేసరికి వాతావరణం పూర్తిగా చల్లబడింది. చూస్తుండగానే ఆకాశంనల్లని మేఘాలతో నిండిపోయింది. భారీ వేగంతో వీచిన ఈదురు గాలుల ధాటికిఅశ్వారావుపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో జనజీవనం స్తంభించిపోయింది. అదే విధంగా వడగండ్లు కూడా పడ్డాయి. గాలుల ధాటికి రహదారులపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. పట్టణంలో పలు చోట్ల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు గాలికి ఎగిరిపోయాయి. ఈ వర్షం, గాలి వానతో మామిడి, జీడి మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణం ఇలా మారడంతో నష్టం వాటిల్లుతుందేమోనని ఆవేదన చెందుతున్నారు. అకాల గాలివాన అశ్వారావుపేట మండల ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేయగా జనజీవనం స్తంభించిపోయింది.

## ప్రగతి ప్రణాళికపై ఎమ్మెల్యే జారె సమీక్ష



**దమ్మపేట, ఏప్రిల్, 6 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన మండల పరిధిలోనిపట్వారిగూడెం గ్రామంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులతో పాటు కొత్తగా ఎన్నికైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో గ్రామాల్లో ఇప్పటికే పరిష్కారమైన సమస్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట బోర్లు, మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి లోపం లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## రామన్నగూడెంలో జాయింట్ సర్వే



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో రెవెన్యూ, అటవీ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ సర్వేను సోమవారం ప్రారంభించారు. రామన్నగూడెం ఆదివాసీలకు సంబంధించి భూములపై గత కొంతకాలంగా ఆదివాసీలు పోరాటం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. కలెక్టర్ హామీ మేరకు జాయింట్ సర్వేను సోమవారం ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

## పంచాయితీలలో పనుల ఆమోదానికి వార్డు సభ్యుల పాత్రే కీలకం



**తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**

పంచాయితీ రాజ్ చట్టంపై నూతనంగా గెలిచిన వార్డు సభ్యులు అవగాహన పెంపొందించుకోవాలని ఎంపిడిఓ అంబటి శ్రీధర్ రాజు కోరారు. సోమవారం రైతు వేదికలో రెండో దఫా పంచాయితీ వార్డు మెంబర్లు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పనులను మెజార్టి వార్డు సభ్యుల అనుమతి మేరకే తీర్మానం చేస్తారని, గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే పనులకే ప్రాధాన్యత కల్పించేలా చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసే రహదారుల నిర్మాణానికి వార్డు సభ్యులు ప్రాధాన్యత ప్రకారం మెజార్టి సభ్యులు ఆమోదం తెలిపినపుడే పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు పాల్గొన్నారు.

## లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి

**తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



ధాన్యం లోడుతో వెళుతున్న లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో డ్రైవర్ మృతిచెందాడు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిపై రాత్రి సమయంలో వెంగన్నపేట నుంచి నూతనకల్ వైపు వెళుతుండగా డ్రైవర్ బ్రిడ్జిపై నుంచి క్రింద పడి, డ్రైవర్ మడక బాస్ (45) అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ రహదారి డ్రైవర్‌కు కొత్త కావడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా అదుపు తప్పి బోల్తా పడి మృతి చెందాడు. మృతదేహాన్ని ఖమ్మం తరలించగా పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజేపి ఆవిర్భావ దినోత్స వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



తల్లాడలో సోమవారం బిజేపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె కృష్ణారావు, వెంకట రామారావు, రాయల రమేష్, పెరిక కిరణ్, యద్దనపూడి శ్రీనివాసరావు, గొల్లమండల నరేష్, చల్లా నరేష్, వేము అశోక్, చౌడ నాగేశ్వరరావు, సత్యనారాయణ, బస్వి రెడినద, సంతోష్, శ్రీను, మొక్కా సత్యం తదితరులు పాల్గొన్నారు.




## బార్ అసోసియేషన్ నూతన కమిటీకి సన్మానం

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



:దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొంది మురళి దంపతులను మందలపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. వారితోపాటు ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్ర బాబు, లేడీ రిప్రజెంటేటివ్ అరుణకుమారి, కోశాధికారి తమ బాలరాజు, లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజ సేవ అభినందనీయ: ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

నలుగురికి ఉపయోగ పడే సమాజ సేవ అభినందనీయమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జారె మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన బాల రవికుమార్ మోరంపూడి చెన్నారావుల ఆర్థిక సహాయంతో అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ఆట వస్తువులు, టీవీ తదితర వస్తువులు వితరణగా అందించారు. వీటిని ఎమ్మెల్యే జారె పాఠశాలలో ఆవిష్కరించి దాతలను అభినందించి సన్మానించారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వాడపల్లి నవమణిరాజు, పర్వతనేని ప్రభాకరరావు, బాల ప్రమీలారాణి, దొడ్డా సరోజినీ, దొడ్డా సత్యావతిలనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి, ఎంఈఓ జగపతి, ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

**దమ్మపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



దమ్మపేట పంచాయితీ పరిధిలో గల పలు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కమిటీసభ్యుల సమక్షంలో సోమవారం బాలింతలకు, యుక్తవయసు బాలికలకు స్థానిక కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా లబ్ధిదారులకు హాజరు తదనుగుణంగా పౌష్టికాహారం పంపిణీ జరగనున్నదని, ప్రతీ నెల 10వ తేదీ లోపు అంగన్‌వాడీ కేంద్రంకి వచ్చి లబ్ధిదారులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణులు, బాలింతలు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం పంపిణీ, ప్రీ స్కూల్ సమర్థంగా పని చేయడానికి ప్రభుత్వం స్థానిక కమిటీల పర్యవేక్షణ పెట్టింది అన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి, కొత్తపేట ఎం.పి.పి.ఎస్ టీచర్, అంగన్వాడీ టీచర్లు పాశం శాంతి కుమారి, గోళ్ళ సీతారావమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కౌన్సిలర్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**అన్వర్ అసభ్య ప్రవర్తన పై చర్యలు తీసుకోవాలి**

**దాడి పై ఫిర్యాదు చేస్తాం**

**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**

వైరా టౌన్ ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయ పై దాడి చేసిన అన్వర్ ను కఠినంగా శిక్షి ంచి మరోసారి మహిళల వైపు కన్నెత్తి చూడకుండా అసభ్య ప్రవర్తన ప్రవర్తించకుండా చర్యలు తీసుకోవాలని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. సోమవారం కౌన్సిలర్ ముళ్లపాటి విజయ ను డాక్టర్ కాపా చంద్రకళ మహిళా కౌన్సిలర్లు వేముల శ్రావణి, చింత నిప్పు సులోచన ,ఉంద్రు వరలక్ష్మి ్మ తో కలిసి మాట్లాడుతూ వార్డులో అమృత్ పథకం కింద త్రాగునీటి సరఫరా కోసం అభివృద్ధి పని లో భాగంగా పైపులై నిర్మాణం జరుగుతుంటే నిర్మాణ పనుల వద్దకు పర్యవేక్షణకు వెళ్ళిన కౌన్సిలర్ విజయ పై అసభ్యంగా ప్రవర్తించిన అన్వర్ ఒక



మహిళా అని చూడకుండా అసభ్యంగా సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన తీరు అక్కడున్న ప్రజలు ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించారు, అభివృద్ధి పనులను అడ్డుకోవడమే కాకుండా మహిళపై దాడి చేసి కాలు ప్యాక్చర్ కి కారణమైన వ్యక్తిపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట చేస్తుంటే అలాంటి మహిళలను గౌరవించాల్సింది పోయి మహిళలపై దాడులకు పాల్పడుతూ అసభ్య ప్రవర్తన చేయడం సిగ్గుచేటని అన్నారు. అతనిపై అతనితో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. పలువురు మహిళలు పాల్గొన్నారు




## వైరా బస్టాండ్ లో మౌలిక వసతులు ఏర్పాటు

**ప్రతిరోజు 40 వేల మంది ప్రయాణికులు**

**వైరా బస్టాండ్ లో ప్రయాణిస్తున్నారు**

**ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి వెల్లడించారు**

వైరా టౌన్ ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



వైరా ఆర్టీసీ బస్టాండ్ ను సోమవారం తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి పరిశీలించారు, ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వైరా మధిర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ బస్ స్టేషన్లను పరిశీలించడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. వైరా బస్టాండ్ ఆవరణ ను పరిశీలించిన అనంతరం ఆర్టిసి యండి నాగిరెడ్డి మాట్లాడుతూ వైరా బస్టాండ్ నిత్యం ప్రయాణికులతో రద్దిగా ఉంటుంది, బస్టాండ్ లో ప్రతిరోజు సుమారు 40 వేల మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ మీద ప్రయాణిస్తూ ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం వారికి అండగా ఉండే విధంగా మహాలక్ష్మి ్మ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఉచిత బస్సు ప్రయాణం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు.వైరా బస్టాండ్ డెవలప్మెంట్ కోసం ప్రత్యేక చర్యలు చేపడతాం, బస్టాండ్ నిర్మాణంలో షాపింగ్ కాంప్లెక్స్ లు తోపాటు బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యం మౌలిక వసతులను కల్పిస్తామని ఆయన తెలిపారు, త్వరలోనే మహిళలకు స్మార్ట్ కార్డులు ప్రభుత్వం అందించనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఆర్ఎం సాయిరామ్, డిఎం డి రామయ్య, వైరా సీఐ వెంకటప్రసాద్ ,ఎస్ఐ లు పుష్పాల రామారావు, పవన్, ఆర్టీసీ అధికారులు, కేవి రేడ్డి, పాలబోయన వెంకటేశ్వరరావు పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రోత్ డ్రైవ్

## కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ లక్ష్మి

కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గ్రోత్ డ్రైవ్ ను సోమవారం నుండి ఈనెల 12వ,తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు కామేపల్లి సర్కిల్ సూప ర్వైజర్ పారుపల్లి లక్ష్మి ్మ తెలిపారు. తొలి రోజు కామేపల్లి 1 అంగన్వాడీ కేంద్రంలో 0 5 సంవత్సరాల పిల్లల బరువులు తీయ డం జరిగిందని తెలిపారు. పిల్లల బరు వులు, ఎత్తులు తెలియజేసి తల్లులకు కౌ న్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగిందని తెలి పారు. ప్రతి రోజు 10 గృహములు చొప్పున ప్రతి అంగన్వాడీ టీచర్ సర్వే నిర్వహించి డేటాని పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి.వసంత, తల్లులు, పిల్లలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కు దోచిపెట్టటానికే లేబర్ కోడ్ లు

**కారేపల్లిలో బీటీ రణదీవే, ఎర్ర శ్రీకాంత్ వర్ధంతులు**

కారేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త



కార్మికుల కష్టాన్ని కార్పొరేట్ కు దోచి పెట్టటానికే మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర అన్నారు. సోమవారం కారేపల్లిలోని హమాలీ అడ్డలో సీఐటీయు నేతలు బీటీ రణదీవే, ఎర్ర శ్రీకాంత్ ల వర్ధంతి ని నిర్వహించారు. అమరుల చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఐక్యత - పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సీఐటీయూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్మికోద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించడంలో బీటీఆర్ చేసిన సేవలు అమోఘమన్నారు. ఖమ్మం జిల్లాలో సీఐటీయు విస్తరణకు ఎర్ర శ్రీకాంత్ ఎంతో కృషి చేశారన్నారు. పని గంటల పెంపు, కనీస వేతనాల అమలు, సంఘం ఏర్పాటు హక్కు, సమ్మె హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కార్మికులను బలి పశువులుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా బీటీ రణదీవె, ఎర్ర శ్రీకాంత్ చూపిన పోరాట బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు, హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు ముక్కా సీతారాములు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కేలోతు రవి, రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, సీఐటీయు నాయకులు తురక సంపత్, తిరపయ్య, సైదులు, బాబు, కోటయ్య, నూకల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో మెగా వైద్య శిబిరం విజయవంతం

**361 మంది రోగులకు వైద్య పరీక్షలు**

**డాక్టర్ కొండూరి హారిక, డాక్టర్ రంజిత్**

కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన మె గా వైద్య శిబిరం విజయవంతం అయిం ది. శిబిరంలో పాల్గొన్న 361 మంది రోగుల కు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమై న మందులను పంపిణీ చేసి ఆరోగ్య జాగ్ర త్తలపై అవగాహన కల్పించి చైతన్య పరిచి నట్లు డాక్టర్ కొండూరి హారిక, డాక్టర్ రంజి త్ తెలిపారు. ఆరు రకాల వైద్య నిపుణు లు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమై న వారిని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు. వేసవిలో ఆరోగ్యం పట్ల రోగులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీ ర ద్వాలి, ఉపసర్పంచ్ అజ్మీర బన్సీ, హెచ్ ఈ ఓకే. వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు రాధాకృష్ణ, నరేంద్ర నాయక్, ఎం.లక్ష్మి ్మ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు జి.తిరు మలయ్య, మల్లికార్జున్, రాంబాబు, ఏ.శ్రీని వాస్, ఎస్.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ పుష్పలత, దీన, ఎల్ టి కల్లూరి ఉమామహేశ్వరరావు, వైద్య సిబ్బంది పా ల్గొన్నారు. తొలుత ఆరోగ్య అంశాలపై ఎముకల డాక్టర్ చెంద్రశేఖర్, కంటి డాక్టర్ రవీన, గైనిక్ డాక్టర్ అనూష, జనరల్ మె డిసిన్ డాక్టర్ యశ్వంత్, పిల్లల డాక్టర్ మోనిక, డెంటల్ డాక్టర్ లావణ్య రోగులు, ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు చేసి మందులను కూడా వారు పంపిణీ చేశారు.

## ఐమాక్స్ వీధి దీపాలు మంజూరి చేసినందుకు కృతజ్ఞతలు

**అప్పాయిగూడెం సర్పంచ్**

కారేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త

సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామానికి ఐమాక్స్ వీధి దీపాన్ని సింగరేణి కాలరీస్ యాజమాన్యం మంజూరు చేశారు, లైట్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని సంబంధిత పర్యవేక్షకులు అప్పాయిగూడెం గ్రామం లో సోమవారం పాయింట్ చేయడం జరిగింది, దీనికి అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎట్టి సధ్యరాణి, వార్డ్ సభ్యులు వాంకుడోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్తీయ శివాజీ, పులసం భద్రం , కుంజ వేంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఈఓపనితీరు పట్ల సంతృప్తి

కారేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త

సింగరేణి మండలం లావుడియా తండా గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ పరిశీలించారు. తరగతుల వారిగా పిల్లల యొక్క సామర్థ్యాన్ని వారి ప్రగతిని పరిశీలించారు .పాఠ్య పుస్తకాలను ఉద్దీపకము. ఇంగ్లీష్ మరియు గణితము వివిధ సామర్థ్యములలో పిల్లల యొక్క ప్రగతి చదవటం రాయటంలో ముందున్నారని నోట్ బుక్స్ ను చూశారు. రైటింగ్ స్కిల్స్ చాలా బాగున్నాయి అని పిల్లలని మెచ్చుకున్నారుఅన్ని సామర్థ్యాలను పరిశీలిస్తూ పాఠశాల చాలా బాగుందని ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల పరిసరాలు వాతావరణం చాలా బాగుందని తెలిపారు. ఇలాగనే ముందు ముందు సాగాలని ఉపాధ్యాయులకు సూచనల ఇచ్చారు విద్యార్థిని విద్యార్థులకు ఒక కథ రూపంలో జీవిత పాఠాలను మన ఎంఈఓ మంచి సందేశాన్ని అందజేశారు. జీరో ఉన్న పాఠశాలను 21 మంది ఎన్రోల్మెంట్ చేసి ఇతరులకు మార్గదర్శకులయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు..

**- డ్రైనేజీ పనులు పరిశీలించిన చైర్ పర్సన్..**

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 23వ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ రిహాన కమల్ పాషా సోమవారం పరిశీలించారు. పట్టణంలోని సిద్ధారం రోడ్డు, వెంకటేశ్వర టాకీస్ రోడ్ లోని, తుమ్మూరు రామారావు వీధి లోని వార్డుల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైపు లైన్ పనులను, అలాగే మురుగు కాలువల (డ్రైనేజీ) క్లీనింగ్ పనులను ఆమె క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని, వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ కే నరసింహన్, ఏ ఈ ఈ సురేష్, వార్డ్ కౌన్సిలర్లు మానస రాము, విరివాడఅపర్ణనాగభూషణం, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ భాష, స్థానిక వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## సింగరేణిలో 56వ రక్షణ పక్షోత్సవాలపై అవగాహన...

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్‌ఓసి నందు ఇంటర్నల్ ఫస్ట్ ఎయిడ్ కాంపిటేషన్ కున్యాయ నిర్ణయితలుగా వచ్చిన టీమ్ కు ఏఐటీయూసీ సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ పిట్ కమిటీల ద్వారా అభినందనలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఫస్ట్ ఎయిడ్ మెంబర్స్ రోడ్ల పైన గాని మన చుట్టూ పరిసర ప్రాంతాలలో జరుగుచున్న ప్రమాదాలను ప్రధమ చికిత్స ద్వారా ఎలా ప్రాణాపాయం నుండి రక్షి ంచాలో వారు క్రుప్తంగా డెమో ద్వారా చూపించినారు. వేసవిలో ఎండ తీవ్రత తో జరుగు ప్రమాదాలను ఎలా నివారించాలో తెలియజేసినారు. ఫస్ట్ ఎయిడ్ బృందానికి ఇన్స్పెక్షన్ టీం వారికి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్ రావు జేవిఆర్‌ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్వీఆర్ ప్రహ్లాద్, ఇంజనీర్ శ్రీనివాసరావు, జే వి ఆర్ ఎస్ ఓ ఎం



రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ గోవింద్, వెల్ఫేర్ ఆఫీసర్ కావ్య లు ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించినందుకు ఏఐటీయూసీ తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ దారాభీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపేంద్ర చారి, బాలసుబ్రమణ్యం, నరేందర్, కృష్ణ శ్రావణ్, శవంత్, తదితరులు పాల్గొన్నారు.

## కేరళ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటితో, డాక్టర్ మట్ట..

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యు డి ఎఫ్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్న వారిని గెలిపించడానికి ఢిల్లీ అధిష్టాన వర్గం ఏఐసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి వాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లుఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఐదు గ్యారెంటీ ్దలా పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నేడు ఐదు గ్యారంటీ ల పై, మావెలికేర , ఆదూర్, అంబాలపూజ, అలా పూజ, నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో, డాక్టర్ మట్టా



దయానంద్ విజయకుమార్, ఇంటింటికి వెళ్లి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వారితోపాటు ఇక్కడనుంచి వెళ్ళిన పలువురు కాంగ్రెస్ ప్రముఖులు ఉన్నారు.

## సింగరేణి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన జీఎం...

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జె.వి.ఆర్, కిష్టారం, ఓపెన్ కాస్ట్ గనులు, జే వి ఆర్ సి హెచ్ పి లోని కార్మికులకు వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా వారి ఆరోగ్యానికి దృష్టిలో పెట్టుకొని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని విభాగాల్లో సోమవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి.ఎం. కార్యాలయ సిబ్బందితో పాటు, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్. వి ఆర్, ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ జెవిఆర్ సిహెచ్‌పి డిజిఎం (ఈ ఎమ్) కె. సోమశేఖర రావుల ఆధ్వర్యంలో ఆయా విభాగాల ఉద్యోగులకు, కార్మికులకు మజ్జిగ అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమం లో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా జరిగింది. గనుల్లో



కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు యాజమాన్యం, కార్మిక సంఘాలు సమన్వయంతో ఈ చర్యలు తీసుకుంటున్నాయని, పని ప్రదేశాలలో చల్లని మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగను నిరంతరం అందుబాటులో ఉంచుతామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఏరియా అధికారులు, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల డెలిగేట్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు...

**- దరఖాస్తులకు 8వ తేదీ ఆఖరు కమిషనర్..**

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్ కులాలకు చెందిన యువతి, యువకులకు స్వయం ఉపాధి పొందుటకు గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు యూనిట్లు పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కే నరసింహం సోమవారం పత్రికలకు తెలిపారు. రవాణా రంగం, పశుసంవర్ధక పథకం ద్వారా యూనిట్లకు ఎస్సీ కులాలకు చెందిన యువతీ యువకులు లబ్ధి పొందుటకు ఈ దిగువ తెలిపిన పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని నరసింహంతెలియజేస్తున్నారు. రవాణా రంగం కు సంబంధించిన ఈవి రెండు చక్రాలు వాహనాలు మొత్తం యూనిట్లు నాలుగు, ఒక్కో యూనిట్కు లక్ష రూపాయలు చొప్పున అందించనున్నారు. ఈవి మూడు చక్రాల వాహనాలు మొత్తం రెండు యూనిట్లు, ఒక్కో యూనిట్ విలువ 3 లక్షలు చొప్పున అందించనున్నారు. పశుసంవర్ధక పథకం, పాడి



గేదలు, మొత్తం యూనిట్లు రెండు, ఒక్కో యూనిట్ విలువ రెండు లక్షల 40 వేల రూపాయలు చొప్పున అందించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు చివరి తేదీ 8వ తేదీ అని, ఆన్లైన్ దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందించాలని, అలా గడువులోపు భౌతిక ప్రతులను సమర్పించని అభ్యర్థులు ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు అనర్హులు అవుతారని కమిషనర్ కే నరసింహ తెలిపారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లిమండలంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్షి ్మనారాయణల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కిష్టాపురం, పాకల గూడెం, గంగారం, కాకర్లపల్లి, రేజర్ల గ్రామాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశం ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి ఎదుగుతుందని, దీనికి పూర్తి బాధ్యత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుని ముందుకెళ్తున్నారని అన్నారు. ఆనాడు రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం నేడు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు, 19 రాష్ట్రాలలో అధికారంలో కొనసాగుతుందని, దీనికి కారణం కార్యకర్తల శ్రమ, పార్టీ పట్ల నిబద్ధత, నిజాయితీయే అన్నారు. భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారం చేపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలలో ఒక చర్చ జరుగుతుందని ఈసారి ఏదేమైనా బీజేపీకి పట్టం కట్టాలని నిర్ణయానికి వచ్చారన్నారు. అంతేగాక ఖమ్మం జిల్లాలో కూడా పార్టీ పోలింగ్ బూత్ స్థాయికి విస్తరిస్తుందని, కార్యకర్తల సంఖ్యాబలం అనూహ్యంగా పెరుగుతుందని పెద్ద నాయకుల చూపు భారతీయ జనతా పార్టీపై ఉందని, ప్రజలు కూడా బిజెపికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వందనపు భాస్కర రావు, నాయకులు చీకటి వసంతరావు, ధరావత్ రామారావు, ఒట్టే పోతురాజు, పబ్బు అప్పారావు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**- బిజెపి పట్టణ కార్యదర్శిగా మోనిక నియామకం....**

సత్తుపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నూతల కంటి పెద్దిరాజు సతీమణి అడ్వకేట్ నూతల కంటి మోనికను పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాఆ పార్టీ అధిష్టానం సోమవారం నియమించింది. మోనిక గత మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున 15 అవార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి గడపగడపకు బిజెపి పార్టీని పరిచయం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు గాను ఈరోజు అధిష్టాన వర్గం గుర్తించి పట్టణ స్థాయి పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టింది. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు సాలి శివకృష్ణ ,లక్షి ్మనారాయణ, తదితరులు పాల్గొన్నారు. బిజెపి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిఅవకాశం కల్పించినందుకు గ్రామ, మండల, జిల్లాస్థాయి, నాయకులకు నూతల కంటే మోనిక కృతజ్ఞతలు తెలిపారు.



## దరఖాస్తు చేసిన ప్రతులను కార్యాలయంలో సమర్పించాలి: ఎంపీడీవో

**కల్లూరు, ప్రభాతవార్త:** స్వయం ఉపాధి కొరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసిన వారందరూ ఆన్లైన్ హార్డ్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ దరఖాస్తుదారులను కోరారు .రవాణా రంగం, ద్విచక్ర వాహనములు, మూడు చక్రవాహనములు, పశుసంవర్ధక శాఖ పథకం, పాడి గేదలు వ్యవసాయ పథకం, సౌర విద్యుత్ మోటార్ పంప్ సెట్, పలు రంగాలలో ఉపాధి కొరకు దరఖాస్తులు చేసుకున్న వారందరూ ఆన్లైన్ కాఫీ లను ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుదారులందరూ అందించాలని ఎంపిడిఓ కోరారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. రైతుల సంక్షేమం గురించి గత ప్రభుత్వం ఏనాడు ఆలోచన చేయలేదని ఆయన అన్నారు. సోమవారం మోటాపురం గ్రామం నందు ఆ గ్రామ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు వ్యవసాయంను పట్టించుకోకుండా వదిలేశారని అన్నారు. వరి వేస్తే



ఉరే అన్న సందర్భం నుంచి నేటి ప్రజా ప్రభుత్వం గిట్టుబాటు ధరలతో పాటు, బోనస్ ను అందించి వ్యవసాయంను ప్రోత్సాహిస్తున్నట్లు చెప్పారు. రైతు భరోసా, వ్యవసాయం యాంత్రీకరణ పనిముట్లు సబ్సీడీ పై అందిస్తున్నట్లు చెప్పారు. రైతులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలను విక్రయించుకోవాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వహాకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మోటాపురం సొసైటీ మాజీ చైర్మెన్ భాగం హేమంతరావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, తన్నీరు కృష్ణమూర్తి, నెల్లూరి భద్రయ్య, నంబూరి రామారావు, గుడిమళ్ల మధు, వెంకటేశ్వర్లు, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, చిట్యాల రమేష్, పగిళ్ల పృధ్వీ, యర్రబోయిన నర్సయ్య, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు, 420 హామీలు విస్మరించిన కాంగ్రెస్

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి మండలం లోని పలు గ్రామాలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలో బిజెపి జెండాలను ఆయన ఎగరవేశారు.ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్



రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం మోసం చేసిందని ఆయన విమర్శించారు. ప్రజా సంక్షేమంను గాలి కొదిలి పాలకులు సొంత ఏజెండాను అమలు చేసుకుంటున్నారని ఆరోపించారు. 47 ఏళ్లలో బీజేపీ అత్యుత్తమ ప్రతిభ కలిగిన ప్రధాన మంత్రులను అందించినట్లు ఆయన చెప్పారు. ఇందిరమ్మ గృహాలకు మూడు రంగులు వేస్తేనే ఫైనల్ బిల్లు ఇస్తామని చెప్పటం కాంగ్రెస్ ప్రభుత్వ దివాలాకోరుతనం కు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్న విషయంను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, భవనాసి దుర్గారావు, బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు. సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, కందరబోయిన వెంకటరమణ, కొదమగుండ్ల స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుని తప్పించుకునే ప్రయత్నం

**జిల్లా అధికారులు విచారణకు ఆదేశం.**
**మంత్రి పొంగులేటిని కలిసేందుకు సిద్ధమవుతున్న గ్రామస్తులు**
**పారదర్శకంగా విచారణ చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్**

**కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**

పాలేరు గ్రామ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరు దొంగే దొంగ..దొంగ అన్నట్లు ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ఓ ఇంటి నెంబర్ మ్యూటేషన్ వ్యవహారంలో లంచం తీసుకున్నట్లు ప్రత్యక్షంగా బాధితులే తెలియజేసిన వ్యవహారంలో ఆయన బండారాన్ని బట్టబయలు చేసిన వారినే దొంగలుగా చూపించేందుకు ఒడిగట్టిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సదరు పంచాయతీ కార్యదర్శి గ్రామానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్ల వద్ద నుంచి ఒక్కొక్కిర నుంచి రూ.6వేలు మొత్తం 18వేలు తీసుకుని వారికి ఇంటినంబర్ వచ్చేందుకు పంచాయతీ రికార్డులలో పేరు ఎక్కించాడు. ఇదే వ్యవహారం ఆనోట ఈనోట విలేకరులకు తెలియడంతో సదరు వ్యవహారంపై విలేకరులే తనను డబ్బులు డిమాండ్ చేశారని తన తప్పు కప్పిపుచ్చు కునేందుకు పాలకవర్గం సభ్యుల మద్దతు కూడగట్టుకునేందుకు వెనకాడని పరిస్థితి నెలకొంది.

**కంచే చేను మేస్తే కావు ఏమి సేయు..?**

పంచాయతీ అభివృద్ధికి కార్యదర్శి ప్రతి పైసా పంచాయతీ అకౌంట్లో జమచేయాలి. ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుంటే పాలేరు గ్రామంలో అందుకు భిన్నంగా పరిపాలన కొనసాగటం విడ్డూరంగా ఉంది. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే సూత్రం పాటిస్తూ పంచాయతీ కార్యదర్శి తన పని తాను కానివ్వడం పలు విమర్శలకు తావిస్తుంది. ప్రతి నిత్యం ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన విధివిధానాలప్రకారం సేవందించాల్సిన కార్యదర్శి సొంత లాభమే ధ్యేయంగా లంచావతారం ఎత్తడం ఏంటని గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు.




**మంత్రి ఇలాఖాలో కంత్రి కార్యదర్శి..?**

పంచాయతీ కార్యదర్శుల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసిన వ్యవహారాన్ని తుంగలోతొక్కి పాలేరు కార్యదర్శి వ్యవహరించిన తీరు పలు విమర్శలకు తావిస్తోంది. నిబంధనలకు వ్యతిరేకంగా లంచం తీసుకుని పనిచేస్తున్నాడని ఇంకొందరు గ్రామస్తులు కూడా మంత్రిని నేరుగా కలిసేందుకూ సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా పాలేరు పంచాయతీ కార్యదర్శి తీరుపై మండల వ్యాప్తంగా చర్చ రచ్చకెక్కడం కొసమెరుపు.

**ఎంపీవో రాజారావు వివరణ..**

.ఇదే విషయంపై ఎంపీవోను కలిసి వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు ఆదేశించిన విధంగా విచారణ చేపట్టి నిజానిజాలు తేల్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ఓరుగల్లు పోరుగర్జన సభ విజయవంతం చేయాలి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

బహుజన ఒరుగల్లు పోరుగర్జన సభను విజయవంతం చేయాలి అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తమ్మడి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈనెల 14న వరంగల్‌లో కేడీసి కాలేజ్ గ్రౌండ్‌లో జరగే బహుజన ఒరుగల్లు పోరుగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు నీర్మాలరత్నం, జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ బహుజనులపై జరుగుతున్న అన్యాయాలు, దోపిడీ, రాజకీయ మోసాలకు ఇక చెక్ పెట్టే సమయం వచ్చిందని స్పష్టంచేశారు. ఇక మౌనంకాదు పోరాటమే మార్గం అంటూ బహుజన సమాజాన్ని ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతీబస్తీ నుండి వేలాదిగా తరలివచ్చి వరంగల్ నేలపై బహుజన శక్తిని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సభ బహుజనుల ఆత్మగౌరవానికి నాంది పలికే పోరుగర్జనగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు మండల ప్రధానకార్యదర్శి గొల్ల ఆనంద్, చందు, అశోక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




## జనగణన కు క్షేత్ర స్థాయిలో బ్లాక్ లు ఏర్పాటు చేయండి

## 10 వ తేదీ లోపు మ్యాప్ లు సిద్ధం చేయాల్సిందే

**నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మే 11 నుంచి జూన్ 9 వరకు జరిగే జనగణనకు సంబంధించిన బ్లాక్ లను వెంటనే ఏర్పాటు చేయాలని తహసీల్దార్ రాంప్రసాద్ వెల్లడించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులు, జీపీవో లతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ప్రభుత్వం జనగననను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతీ పంచాయతీలో 200 ఇళ్లకు ఒక బ్లాక్ గా ఏర్పాటు చేయాలని వాటికి తోడుగా మ్యాప్ ను తయారు చేయాలని సూచించారు. ఈ నెల 10 వ తేదీ లోపు ఈ ప్రక్రియ ను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 10వ తేదీ తరువాత ఎన్యూమరేటర్స్ కు శిక్షణ ఉంటుందని చెప్పారు. జీపీవో లు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర. సాయిలో బ్లాక్ లు, మ్యాప్ లు సిద్ధం చేయటంలో నిర్లక్యం చేయకుండా సకాలంలో అందించాలని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూధనరావు, ఏఎస్ఓ స్పందన, పంచాయతీ కార్యదర్శులు, జీపివోలు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సత్కరిస్తున్న బిఆర్ఎస్ నేతలు,



**నేలకొండపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాంప్రసాద్ ను సోమవారం ండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాస రావు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదా రెడ్డి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, స్థానిక గ్రామపంచాయతీ 7వ వార్డ్ మెంబర్ యలమంద, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, మండల నాయకులు మారగాని పద్మారావు, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడీఏ కోక్యనాయక్‌కు ఘన సన్మానం



**కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**

మండలంలో గతంలో ఏడీఏగా పనిచేసే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసుకుంటూ ప్రజల మనలను పొందిన ఏడిఏ కోక్యా నాయక్ ఇటీవల ఎదులాపురం మున్సిపాలిటీ ఏడిఏ గా బదిలీపై వెళ్లిన సంగతి పాఠకులకు విధితమే. సోమవారం నాయకన్ గూడెంలో రైతుల ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఏడిఏ వెంకన్న బానోత్ శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కంచర్ల వీరారెడ్డి, వీరన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు లింగారెడ్డి, సర్పంచులు సైదమ్మ, కొండలరావు, నరేష్, రైతులు విద్యుత్ ఏఈలు, సిబ్బంది, పాల్గొని ఘనంగా సన్మానించారు.

# ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**

**ధాన్యం రవాణా వాహనాలకు జీపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ఏప్రిల్ 6, ప్రభాత వార్త : ప్రణాళికాబద్ధంగా రబీ (యాసంగి) పంట ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లో గ్రీవెన్స్ అనంతరం ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..రబీ పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తూ, ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల నుంచి డిమాండ్ రాకముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని, ప్రతి మండల పరిధిలో కోతలు ఏ సమయంలో జరుగుతాయో షెడ్యూలు సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచించారు.

గన్ని సంచులు అవసరం మేరకు ఆర్డర్ చేసి తెచ్చి పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. రబీ కొనుగోలు సజావుగా సాగేందుకు వీలుగా ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రేపు దిశా సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై సమగ్ర సమీక్ష కోసం బుధవారం దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీన ఉదయం 11 గంటలకు ఐడీఓసీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించాలని నిర్ణయించగా, పరిపాలనా కారణాల వల్ల సమయాన్ని సవరించి ఉదయం 11 గంటలకు మార్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సభ్యులు ఈ మార్పును గమనించి సమయానికి హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనుండగా, కోచైర్మన్‌గా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొననున్నారు. శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్స్ , దిశా కమిటీ సభ్యులు, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతి, నిధుల వినియోగం, లక్ష్యాల సాధన, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలు, వివరాలతో సమావేశానికి సిద్ధంగా హాజరు కావాలని ఆదేశించారు.

## పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా**

**వైద్య సిబ్బంది బాధ్యతగా పని చేయాలని ఆదేశం**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6



స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, పలు విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించి, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించి, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు మరియు వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పలువురు ఉన్నారు.



## భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనుమతి లేకుండా ఎవరినీ గోదాములోకి అనుమతించకూడదని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం జిల్లా కలెక్టర్ అంకిత్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదామును చేశారు. ఈ సందర్భంగా గోదాములో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతినెలా నిర్దిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా గోదాము లోని భద్రతా ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించిన కలెక్టర్, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. అన్ని కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, ఎటువంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోదాం పరిసర ప్రాంతాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం గోదాం తనిఖీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కే. నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సీ కాలనీ లో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని, స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ, సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 548 లో తమ అత్తమామకు భూమి ఉందని, అత్తమామల మరణాంతరం తన భర్త కూడా మరణించారని, ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ భర్తకు రావలసిన నష్టపరిహారం తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ జి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం బద్రుతండ, ఒంటి గుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూగర్భ శాఖ సహాయ సంచాలకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.